

చెన్నుపాటి లక్ష్మయ్య గారు

# ఐక్య ఉపాధ్యాయ

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ అధికార పత్రిక

సంపుటి - 3 సంచిక - 1 కృష్ణా/విజయవాడ డిసెంబర్- 2020 పేజీలు -36 రూ.15.00



## అక్షర చైతన్యానికి అరుణాంజలి



విద్యాశాఖ మంత్రితో చర్చల సందర్భంగా



ఐక్యఉపాధ్యాయ పూర్వ ప్రధాన సంపాదకులు
కె.కేశవరెడ్డి గారి మృతికి నివాళి



మాన్యువల్ కౌన్సిలింగ్ పోస్టుల బ్లాక్‌పై విద్యాశాఖమంత్రితో ఫ్యాప్టో చర్చలు




కృష్ణా జిల్లా సమావేశంలో యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ

## పిడిఎఫ్ ఎమ్మెల్సీల ప్రాతినిధ్యాలు



విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్‌తో



ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శి ఎస్.ఎస్.రావత్‌తో




సమస్యల పరిష్కారానికి పోస్ట్‌కార్డ్ ఉద్యమం



రైతుల ఆందోళనకు మద్దతుగా సంతకాల సేకరణ కార్యక్రమంలో

## కేశవరెడ్డి గారి సంస్మరణ సభ





# ఐక్యఉపాధ్యాయ

విద్యా విషయక మాసపత్రిక

## సంపాదక వర్గం

**టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వరరావు**
సంపాదకులు

సంపాదకవర్గ సభ్యులు
**పొక్కిరెడ్డి బాబురెడ్డి**
**షేక్ సాబ్జీ**
**సిహెచ్.శ్రీహరి**
**పి.రమణారెడ్డి**


## ఈ సంచికలో...


| | |
|---|---|
| జాతీయం-అంతర్జాతీయం | - 4 |
| చెన్నుపాటి ఆశయాలతో .... | - 5 |
| నిశ్శబ్ద స్ఫూర్తిప్రదాత కేశవరెడ్డి | - 6 |
| మేధోయోధుడు కేశవరెడ్డి | - 7 |
| ఉద్యోగులు - ఆదాయపు పన్ను.... | - 9 |
| పిల్లలు నేర్చుకోవడంలో పాఠశాల... | - 11 |
| మానవ హక్కుల ప్రాధాన్యత | - 13 |
| బతుకమ్మ (కథ) | - 14 |
| ముఖ్యమైన ప్రాతినిధ్యాలు | - 15 |
| పిడిఎఫ్ ప్రస్తావనలు-ప్రాతినిధ్యాలు | - 16 |
| ప్రశ్నోత్తరాలు | - 17 |
| నిరసన కార్యక్రమాలు | - 18 |
| సదస్సులు - సమావేశాలు | - 21 |
| ప్రభుత్వ ఉత్తర్వులు | - 23 |



| | | |
|---|---|---|
| దశాబ్దిచందా : | ₹ | 1250-00 |
| 5 సం॥ చందా : | ₹ | 650-00 |
| సం॥ చందా : | ₹ | 150-00 |
| విడిప్రతి : | ₹ | 15-00 |

Union Bank Online
A/c No. 346402010025027
IFSC Code : UBIN0534641



**ఐక్యఉపాధ్యాయ**
యుటియఫ్ ఆఫీస్, పాలపర్తివారి వీధి
గవర్నర్‌పేట, విజయవాడ-520002
Ph.No. : 0866-2973763
MobileNo. : 9494112533
Website : www.aputf.org
E-mail : ikyopadhyaya1975@gmail.com


# అక్షర చైతన్యం కేశవరెడ్డి

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ మొదటితరం నాయకులలో ఒకరు, ఐక్యఉపాధ్యాయ పూర్వ ప్రధాన సంపాదకులు, రచయిత, సాహిత్యవేత్త, అనువాద రచయిత కొమ్మారెడ్డి కేశవరెడ్డి నవంబర్ 26న మరణించారు. ఆయన మృతి సాహితీ? లోకానికి తీరనిలోటు.

కేశవరెడ్డి బాల్యం నుండి సాహిత్యం పట్ల, కళలపట్ల మక్కువ చూపేవారు. అదే క్రమంలో ఆయన జీవితాంతం రచనా వ్యాసంగంలోనే కొనసాగారు.

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ సూత్రాలైన అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహలను తుచ తప్పకుండా పాటించిన వ్యక్తి కేశవరెడ్డి. నిరంతరం అధ్యయనం చేయడం, అధ్యయనం చేసిన అంశాలను రచనల ద్వారా అందరికి అందించడం చేశారు. తాను పనిచేసిన పాఠశాలల్లో మంచి ఉపాధ్యాయుడిగా పేరు తెచ్చుకోవడమే కాకుండా ఆ పాఠశాలల పరిధిలోని సమాజంతో మమేక మయ్యేవారు.

నిరంతరం అధ్యయన శీలి కేశవరెడ్డి. ఇతర భాషలలోని ప్రజలకు ఉప యుక్తమైన అనేక రచనలను తెలుగులోకి అనువాదం చేశారు. అనువాదం అంటే మక్కికిమక్కి అనువదించడం కాకుండా మూల రచనని బాగా అధ్యయనం చేసి పాఠకులకు ఆసక్తి కలిగే విధంగా రచనలను అందించేవారు. విద్యార్థి దశనుండి పద్యాలు, కవితలు, కథలు రాయడం ప్రారంభించిన ఆయన ముప్పెకిపైగా ప్రామాణిక గ్రంథాలను తెలుగులోకి అనువదించారు. మాక్సింగోర్కి రచనేలు కేశవరెడ్డి దృక్పథంలో కొత్త వెలుగులను ప్రసరింపజేశాయి. అభ్యుదయ భావాలు కలిగిన కేశవరెడ్డి తన రచనలలో వర్గ దృక్పథాన్ని స్పష్టంగా తెలియజేసేవారు.

యుటియఫ్‌లో అప్పారి వెంకటస్వామి, దాచూరి రామిరెడ్డి వంటి అగ్ర నాయకులతో కలిసి పనిచేసి ఉద్యమానికి ఎనలేని సేవలు అందించారు.

ఐక్యఉపాధ్యాయ పత్రిక సంపాదకవర్గ సభ్యునిగా, ప్రధాన సంపాదకునిగా దశాబ్దకాలం పనిచేశారు. పత్రికలో వైవిధ్యభరితమైన శీర్షికలను తీసుకురావడం లో కృషి చేశారు. పాఠకులను చైతన్యపరిచే విధంగా పత్రికలోని శీర్షికలను తీర్చిదిద్దారు.

ఉపాధ్యాయ ఉద్యమనేతగానే కాకుండా ప్రముఖ విద్యావేత్తగా, రచయితగా సామాజిక స్పృహతో పనిచేసిన కేశవరెడ్డి మృతి ప్రజాతంత్ర ఉద్యమానికి తీరని లోటు. వారి మృతికి ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ అరుణాంజలి తెలుపుతోంది. వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్ళడమే ఆయనకు అందించే నివాళి. ☯

**జోహార్ కేశవరెడ్డి**

PRINTED AND PUBLISHED BY **POKKIREDDI BABU REDDY**, ON BEHALF OF A. P.UNITED TEACHERS FEDERATION, PRINTED AT PRAJASAKTI PRINTERS&PUBLISHERS PVT LTD, D.NO.27-30-4, AKULAVARI STREET, GOVERNERPET, VIJAYAWADA- 520002, KRISHNA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT A. P.UNITED TEACHERS FEDERATION, 27-31-11, PALAPARTHIVARI VEEDHI, GOVERNERPET, VIJAYAWADA.520002, KRISHNA DISTRICT, ANDHRA PRADESH. **EDITOR : T.S.L.N.MALLESWRA RAO.**

# జాతీయం అంతర్జాతీయం

## గ్లోబల్ టీచర్ ప్రైజ్ విన్నర్‌గా భారతీయుడు

ఉపాధ్యాయునిగా అత్యంత ప్రభావం చూపి, వృత్తిలో ప్రపంచంలోనే అత్యుత్తమంగా నిలిచిన వారికి ప్రతి ఏటా వర్కే ఫౌండేషన్ 'గ్లోబల్ టీచర్ ప్రైజ్' అవార్డును అందిస్తూ వస్తోంది. ఈ క్రమంలోనే 'గ్లోబల్ టీచర్ ప్రైజ్-2020' అవార్డు భారతదేశాన్ని వరించింది. మహారాష్ట్రకు చెందిన ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు రంజిత్ సిన్హ్ దిసాలే ఈ అవార్డుకు ఎంపికయ్యాడు. ఈ అవార్డు కింద ఆయన రూ.7.38 కోట్ల నగదు అందుకోనున్నాడు. ఈ బహుమతి కోసం 140 దేశాల నుంచి మొత్తం 12 వేలకు పైగా నామినేషన్లు వచ్చాయని, తుది దశ ఎంపికలో మొత్తం పది మంది నిలవగా రంజిత్ విజేతగా నిలిచారని ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు.

## చంద్రుడిపై దిగిన చైనా రోబో

చంద్రుడిపై నుంచి రాళ్లు, మట్టి నమూనాలు భూమికి తీసుకొచ్చేందుకు చైనా పంపిన లూనార్ రోబో చందమామపై డిసెంబర్ 1వతేదీన విజయవంతంగా దిగింది. ముందుగా నిర్దేశించిన ప్రాంతంలోనే చాంగే 5 వ్యోమనౌక దిగిందని చైనా ప్రభుత్వం ప్రకటించింది. చంద్రుడిపైకి మనిషిని పంపించే ప్రాజెక్టులో భాగంగా ముందుగా ఈ రోబోను చైనా అంతరిక్ష ప్రయోగ సంస్థ పంపింది. చందమామ ఉపరితలంపై మట్టి, రాళ్లు సేకరించి పరిశోధన చేయటం ద్వారా భవిష్యత్‌లో అక్కడ మనిషి జీవనానికి వీలవుతుందో లేదో తెలుసుకోవడమే ఈ పరిశోధన ముఖ్య ఉద్దేశం.

## ఉద్యోగాలు కోల్పోయాం..., సాయం చేయండి

అమెరికా ఆర్థిక పరిస్థితి రోజు రోజుకీ దిగజారుతోంది. ఉద్యోగాలు కోల్పోయాం.., సాయం చేయండి మహాప్రభో అంటూ... అమెరికాలో ఉద్యోగాలు కోల్పోయినవారి ఆక్రందన ఇది. ప్రతివారం లక్షల సంఖ్యలో కార్మిక శాఖకు దరఖాస్తులు వచ్చిపడుతున్నాయి. తాజా సమాచారం ప్రకారం.., ఉపాధి లేదు.., ఉద్యోగం కోల్పోయాం,.. సాయం చేయండి అంటూ నవంబరు 25నాటికి కార్మికశాఖకు 7,78,000 దరఖాస్తులు వచ్చాయి. అయితే, నవంబరు చివరి వారంతో పోల్చితే ప్రభుత్వ సాయం కోసం క్లెయిమ్ చేసుకున్నవారి సంఖ్య 30వేలు పెరిగింది. ఈ దరఖాస్తుల సంఖ్యలో వరుసగా తదుపరి వారంలోకూడా పెరుగుదల నమోదయింది. ఆర్థికమాంద్యం, కరోనా నేపథ్యంలో తలెత్తిన సంక్షోభం వల్ల అమెరికాలో వర్తక, వాణిజ్య సంస్థలు పెద్ద సంఖ్యలో మూతపడ్డాయి. వివిధ రంగాల్లో పరిశ్రమలు హఠాత్తుగా మూతపడటంతో లక్షలాది మంది ఉపాధి కోల్పోయారు. దీంతో ప్రభుత్వ సాయం కోసం 'క్లెయిమ్' చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

## ప్రపంచ ఫుట్‌బాల్ హీరో మారడోనా ఇకలేరు

అద్వితీయమైన తన ఆటతో ఫుట్‌బాల్ ప్రేమికులను ఓలలాడించిన ప్రపంచ ఫుట్‌బాల్ హీరో మారడోనా ఆరుపదుల వయసులో గుండెపోటుతో మరణించారు. కొకైన్ వాడకం, ఊబకాయం వంటి అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొన్నారు. ఇటీవల ఆయన మెదడుకు శస్త్రచికిత్స జరిగింది. ఆరోగ్యం విషమించడం తో కన్ను మూశారు. మారడోనా డిగో 1986లో అర్జెంటీనాకు ప్రపంచకప్‌ను అందించారు.



ఎస్.పి.మనోహర్ కుమార్
ప్రధానకార్యదర్శి,కృష్ణా జిల్లా

## బెంగాల్‌లో ఉపాధ్యాయులపై లాఠీచార్జ్

శాంతియుతంగా నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులపై మమతా బెనర్జీ ప్రభుత్వ పోలీసులు మరోసారి దాడి చేశారు. 2016 నుంచి పెండింగ్‌లో ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, ఉన్నత ప్రాథమిక విద్యా రంగంలో ఉద్యోగాలివ్వాలని కోరుతూ కోల్‌కతాలో ఉపాధ్యాయులు రెండు రోజుల నుంచి సాల్ట్ లేక్ సిటీ వద్ద నిరసన తెలుపుతున్నారు. వారిపై పోలీసులు లాఠీఛార్జ్ చేసి, అక్కడి నుంచి ఖాళీ చేయించారు. దీంతో పలువురు ఉపాధ్యాయులు గాయపడ్డారు. అనంతరం వారు మౌలాలి వద్ద సమావేశమయ్యారు. సీల్దా స్టేషన్ సమీపంలో ర్యాలీ చేపట్టారు. వీరికి సిపిఎం నాయకులు సంఘీభావం తెలిపారు. ఉపాధ్యాయులపై దాడిని తీవ్రంగా ఖండించారు.

## పద్మవిభూషణ్‌ను వెనక్కిచ్చిన పంజాబ్ మాజీ సిఎం

వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్న రైతులపై మోడీ సర్కార్ వ్యవహరించిన తీరును పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి, శిరోమణి అకాలీదళ్ నేత ప్రకాష్‌సింగ్ బాదల్ ఖండించారు. ప్రభుత్వం రైతులకు చేస్తున్న ద్రోహాన్ని నిరసిస్తూ పద్మ విభూషణ్ అవార్డును వెనక్కి ఇస్తున్నట్లు బాదల్ ప్రకటించారు.

## ఆ నాలుగు రోజులను వేతన సెలవులుగా పరిగణించండి

రుతుస్రావ సమయంలో మహిళా ఉద్యోగులకు వేతన సెలవులను మంజూరు చేయాలన్న అంశాన్ని పరిగణనలోకి తీసుకోవాలని ఢిల్లీ లేబర్ యూనియన్, రాష్ట్ర ప్రభుత్వాలను ఢిల్లీ హై కోర్టు ఆదేశించింది. ఈ అంశంపై వీలైనంత త్వరగా నిబంధనల ప్రకారం చట్టాలు అమలయ్యేలా చూడాలని చీఫ్ జస్టిస్ డిఎన్. పటేల్, జస్టిస్ ప్రతీక్ జైన్‌లతో కూడిన ద్వి సభ్య ధర్మాసనం పేర్కొంది.

## పాఠకుల అభిప్రాయాలు పంపండి

"ఐక్యఉపాధ్యాయ" మాసపత్రిక ఉపాధ్యాయ సమస్యలు, ఉద్యమాలతో పాటు అనేక సామాజిక, ఆర్థిక, అకడమిక్ అంశాలపై వ్యాసాలు ప్రచురిస్తోంది. కథలు, కవితలతోపాటు పలు శీర్షికలు నిర్వహిస్తోంది. వీటిపై పాఠకుల ప్రతిస్పందనను ఆహ్వానిస్తున్నది. పత్రికలో ప్రచురితమైన అంశాలపై మీ అభిప్రాయాలు మరియు ఏఏ అంశాలు వుంటే బాగుంటుందో మా దృష్టికి తీసుకు వస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది. మీ అభిప్రాయాలు క్లుప్తంగా, సూటిగా ఉత్త రాల ద్వారాగానీ, మెయిల్ ద్వారాగానీ తెలియజేయగలరు.

**ఉత్తరాల ద్వారా...**

"ఐక్యఉపాధ్యాయ" యుటియఫ్ ఆఫీస్, 27-31-11, పాలపర్తివారి వీధి, గవర్నరుపేట, విజయవాడ.520002.
ఇ-మెయిల్ **ikyopadhyaya1975@gmail.com**కి పంపవచ్చు.

– సంపాదకవర్గం

# చెన్నుపాటి ఆశయాలతో ముందుకెళ్దాం!



పి.బాబురెడ్డి
రాష్ట్ర ప్రధానకార్యదర్శి
యుటియఫ్

ఉపాధ్యాయ ఉద్యమ పితామహుడు అమరజీవి చెన్నుపాటి లక్ష్మయ్య మరణించి అర్ధశతాబ్ది దాటింది. వారు నిర్మించిన ఉద్యమం తెలుగునాట ఉపాధ్యాయుల హక్కులను కాపాడుతూ ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు కృషి చేస్తోంది.

లక్ష్మయ్యగారు గుంటూరు జిల్లా చిలకలూరిపేట మండలం వేలూరు గ్రామంలో 1912 జులై 1న చిన్న రైతు కుటుంబంలో జన్మించారు. ప్రాథమిక విద్య ఏలూరులో, 8వ తరగతి వరకు చిలకలూరిపేటలో పూర్తిచేసి 1940లో నరసరావుపేటలో హయ్యర్‌గ్రేడ్ ట్రైనింగ్ స్కూల్‌లో చేరి ట్రైనింగ్ పూర్తి చేశారు. ఆ తర్వాత తాలూకా బోర్డు స్కూల్‌లో హయ్యర్‌గ్రేడ్ టీచర్‌గా చేరారు. గ్రామంలోని వామపక్ష రాజకీయాల ప్రభావం ఆయన్ని సమాజం గురించి ఆలోచింపజేసింది.

భారత స్వాతంత్ర ఉద్యమం ఉవ్వెత్తున జరుగుతున్న కాలం. రష్యా విప్లవం తర్వాత ప్రపంచ వ్యాప్తంగా ప్రజా ఉద్యమాలు పెల్లుబికిన కాలం. సోషలిస్టు ప్రభుత్వాలు ఏర్పాటుతోపాటు అనేక దేశాలు స్వతంత్రం పొందిన రోజులు. బ్రిటిష్ పాలనలో గ్రామాల్లో ప్రజల కష్టాలు స్వయంగా చూశారు. కనీస జీతాలు లేక యాజమాన్యాల వద్ద బానిసల్లా పనిచేస్తున్న బడిపంతుళ్ళను చూసారు.



చెన్నుపాటి లక్ష్మయ్య గారు

చెన్నుపాటి వృత్తిరీత్యా ఉపాధ్యాయుడైనా సామాజిక స్పృహ కలిగి ఉన్నందున ఆనాటి సామాజిక పరిస్థితుల్ని ఉపాధ్యాయుల స్థితిగతుల్ని బాగా అధ్యయనం చేశారు. సమాజంలో మార్పులు వస్తేనే ఉపాధ్యాయుల జీవితాలు మారుతాయని అవగాహన చేసుకున్నారు.

సమాజం మార్పుకోసం పనిచేయాలని నిర్ణయిం చుకున్నారు. కష్టాల్లో ఉన్న ఉపాధ్యాయుల పక్షాన నిలబడి పోరాటం చేయడం కోసం అందరినీ ఐక్యం చేసి సంఘాన్ని పెట్టారు. ఎన్నో నిర్బంధాలను ఎదుర్కొంటూ రాష్ట్ర వ్యాప్తంగా తిరిగి సంఘం నిర్మించారు.

సర్టిఫికెట్లు రద్దుచేసినా, ఉద్యోగాల నుండి తొలగించినా బెదరక ఉద్యమించారు.

స్వంత లాభం కొంత మానుకు, పొరుగువారికి తోడుపడవోయ్ అని గురజాడ చెప్పిన మాటను ఆచరించాలని చెప్పారు.

యువకులు దేశ రాజకీయాల్ని, ఉపాధ్యాయుల జీవన పరిస్థితుల్ని ప్రభుత్వ నియంతృత్వ విధానాలను అధ్యయనం చేయాలని, ఉద్యమాలలోకి రావాలని, సంఘాన్ని పటిష్టం చేయాలని ఉద్బోధించేవారు.

చెన్నుపాటి గారు చెప్పిన విధానాలు ఆచరించేవారు ఉద్యమమే ఊపిరిగా పనిచేశారు. ఆర్థిక అంశాలలో నిజాయితీగా, పారదర్శకంగా ఉండేవారు. ఉపాధ్యాయుల సమస్యలు - పరిష్కారం అయ్యే వరకు వదిలిపెట్టేవారు కాదు.

నేను కాని ఈ తరం నాయకులు, కార్యకర్తల్లో చాలామంది చెన్నుపాటి లక్ష్మయ్యగారిని చూడలేదు. కాని వారి సిద్ధాంతాలకు, ఆశయాలకు నిజమైన వారుసులైన అప్పారి వెంకటస్వామి, దాచూరి రామిరెడ్డి గార్ల త్యాగాలు, పనివిధానాలల్లో లక్ష్మయ్యగారిని చూశాము. అదే స్ఫూర్తితో పనిచేద్దాం.

లక్ష్మయ్యగారి కాలంలో పరిస్థితులు వేరు నేటి పరిస్థితులు వేరు.

సంఘం పెట్టుకొనే స్వాతంత్ర్యం లేదు. మద్రాసు హైకోర్టులో సంఘ స్వాతంత్ర్యం కోసం రిట్ వేశారు.

తేది.19.10.1951న జస్టిస్ రాజ మన్నార్ రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1) (సి) ప్రకారం భారత పౌరునికి వాక్, సభా, సంఘ, పత్రికా స్వాతంత్రాలపై ప్రభుత్వం ఆంక్షలు విధించరాదని చారిత్రాత్మక తీర్పునిచ్చారు.

ఆ తీర్పు తర్వాతనే ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్ర వ్యాపిత సంఘాలు ఏర్పడ్డాయి.

కోర్టు ఖర్చులకు గాను సూళ్ళూరుపేట సెంటర్ క్లాసులో చెన్నుపాటి గారు పిలుపునిస్తే మహిళా ఉపాధ్యాయులు వంటిమీద నగలు ఇచ్చి ఉద్యమాన్ని రక్షించాలని కోరడం చూసి చెన్నుపాటిగారు చలించిపోయారు. ఆ తరం ఉపాధ్యాయుల త్యాగం, ఉద్యమం పట్ల ఆప్యాయత మనం గుర్తుంచుకోవాలి.

ఉపాధ్యాయుల సమస్యలపైనేగాక సామాజిక సమస్యలపై కూడా ఉద్యమించారు కాబట్టి ఆ రోజుల్లో సంఘానికి ప్రజాదరణ లభించింది. అదే ఒరవడిలో ఉద్యమాన్ని నడపాలని దాచూరి, అప్పారి చెప్పిన మాటలు మనం ఆచరించాలి.

ప్రపంచీకరణ, సంస్కరణలను అమలు చేస్తున్న నేటి పాలకుల విధానాల వల్ల విద్య వ్యాపారంగా మారింది. కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా చట్టాలు చేస్తున్నారు. పార్లమెంట్‌లో చర్చించకుండా నూతన జాతీయ విద్యా విధానం-2020 అమలులోకి తేవడమే తాజా ఉదాహరణ.

విద్యారంగమే కాదు బ్యాంకింగ్, ఇన్సూరెన్స్, బొగ్గు, విద్యుశ్చక్తి, రైల్వేలు, రక్షణ, విమానయాన లాంటి రంగాలు కూడా కార్పొరేట్ మయం చేస్తున్నారు. వ్యవసాయరంగంలో తెచ్చిన 3 చట్టాలు రైతుల జీవితాలనే కాదు ప్రజల ఆహార భద్రతకు కూడా మంగళం పాడనుంది.

ఉద్యోగులు పోరాడి సాధించుకున్న పెన్షన్ రద్దు చేశారు. కార్మిక చట్టాలను మార్పుచేసి సమస్యల గురించి ప్రశ్నించే ప్రజాస్వామిక హక్కులు రద్దు చేశారు.

(తరువాయి 8వ పేజీలో)

# నిశ్శబ్ద స్ఫూర్తిప్రదాత కేశవ రెడ్డి
## సంస్మరణ సభలో వక్తలు



యుటియఫ్ సీనియర్ నాయకులు, సాహితీవేత్త, అనువాద రచయిత కొమ్మారెడ్డి కేశవరెడ్డి సంస్మరణ సభ డిసెంబర్ 6న విజయవాడ ఎం.బి.విజ్ఞాన కేంద్రంలో జరిగింది. సభకు యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ, అంజిరెడ్డి అధ్యక్షవర్గంగా వ్యవహరించారు. తొలుత కేశవరెడ్డి చిత్రపటానికి నివాళి అర్పించారు.



యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి ఆహ్వానం పలుకుతూ తాను నమ్మిన సిద్ధాంతం పట్ల చివరిదాకా నిలబడిన వ్యక్తి కేశవరెడ్డి అన్నారు. ఇతర భాషల్లోని అభ్యుదయ సాహిత్యాన్ని తెలుగులోకి అనువాదం చేశారన్నారు.



యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ మాట్లాడుతూ కేశవరెడ్డి భౌతికంగా దూరం అయినా ఆయన ఆశయాలు, ఆలోచనలు అక్షర రూపంలో మన మధ్యనే వున్నాయన్నారు. ఆయన రచనల ద్వారా తన అంతరంగాన్ని ఆవిష్కరించారన్నారు. యుటియఫ్‌లో ఆయనది ఒక అధ్యాయం అన్నారు.

పిడిఎఫ్ ఫ్లోర్ లీడర్ వి.బాలసుబ్రహ్మణ్యం ఆన్‌లైన్ ద్వారా మాట్లాడుతూ, యుటియఫ్ జనవిజ్ఞాన వేదిక వంటి ఉద్యమాల నుండి వచ్చిన వారిలో కేశవరెడ్డి ఒకరని అన్నారు. కేశవరెడ్డి మంచి ఉపాధ్యాయుడు, నిశ్శబ్ద స్ఫూర్తిప్రదాత అన్నారు. ఆయన కఠినమైన సిద్ధాంత నిబద్ధుడు అన్నారు. తన రచనల గురించి ఎవరు సూచనలు చేసినా వినమ్రతతో తీసుకునే వారన్నారు. తన ఆలోచనలకు, ఆశయాలకు అనుగుణంగా కుటుంబాన్ని కూడా తీర్చిదిద్దడం గొప్ప విషయ మన్నారు.



కృష్ణా-గుంటూరు జిల్లాల శాసనమండలి సభ్యులు కె.ఎస్.లక్ష్మణ రావు మాట్లాడుతూ ఆయన అనువాదం చేసిన పుస్తకాల ద్వారా వర్గ దృక్పథాన్ని ఆవిష్కరించారన్నారు. నిరంతరం అధ్యయనం చేసిన వ్యక్తి కేశవరెడ్డి అన్నారు.

ప్రజాశక్తి సంపాదకులు, పూర్వ శాసనమండలి సభ్యులు ఎం.వి.ఎస్.శర్మ మాట్లాడుతూ కేశవరెడ్డి లాంటి నాయకులు వేసిన సిద్ధాంత పునాదుల మీద నేటితరం పనిచేయాలన్నారు. అనువాద రచన మానసిక శ్రమతో కూడిన పని అన్నారు. కేశవరెడ్డి సైద్ధాంతిక నిబద్ధతతోనే ఆ పనిని చేయగలిగారన్నారు. యుటియఫ్ ఆయన సిద్ధాంతాలను కొనసాగించే విధంగా పని చేయాలన్నారు.





యుటియఫ్ పూర్వ అధ్యక్షులు కె.జోజయ్య మాట్లాడుతూ ఉద్యమాలను సమర శీలతగా నిర్వహించాలంటే సమాజం గురించి అవగాహన చేసుకోవడం, చైతన్యవంతం చేయడం అవసరం అన్నారు. కేశవరెడ్డి తన రచనల ద్వారా ఆ విధంగా చేసారన్నారు.



తెలంగాణ రాష్ట్ర యుటియఫ్ ప్రధానకార్యదర్శి చావా రవి మాట్లాడుతూ కేశవరెడ్డి వంటి సైద్ధాంతిక ఆలోచనలున్న సాహితీవేత్తల అవసరం నేటి పరిస్థితులలో వుందన్నారు. ఆయన స్మృతులను గుర్తు చేసుకుంటూ ఆయన ఆశయాలను కొనసాగించాలన్నారు.



యుటియఫ్ సీనియర్ నాయకులు ఎం.ఏ.కె. దత్తు మాట్లాడుతూ పతనమవుతున్న ప్రభుత్వ విద్యా వ్యవస్థను రక్షించుకోవాల్సిన అవసరం వుందన్నారు. దానికోసం కేశవరెడ్డి పనిచేసిన విధానాన్ని ఆదర్శంగా తీసుకోవాలని, ఉద్యమ తరగతులలో సాహిత్యాన్ని పరిచయం చేయాలని అన్నారు.



సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు వి.శ్రీనివాస రావు మాట్లాడుతూ అహంభావం లేని మేధావి కేశవరెడ్డి అన్నారు. సమాజం పట్ల, దేశం పట్ల నిబద్ధత గలిగిన వ్యక్తి అని, చెప్పింది ఆచరించే వ్యక్తి కేశవ రెడ్డి అన్నారు.

సభలో యుటియఫ్ సీనియర్ నాయకులు టి.అంజిరెడ్డి, వి.విశ్వ నాథం, శివన్నారాయణ, యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, కొందరు బంధుమిత్రులు మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర కోశాధికారి కె.శ్రీనివాసరావు రాష్ట్ర కార్యదర్శులు ఎ.కృష్ణసుందరరావు, ఏ.ఎన్.కుసుమకుమారి, ఐక్యఉపాధ్యాయ ప్రధానసంపాదకులు టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వర రావు, యుటియఫ్ కార్యకర్తలు, కేశవ రెడ్డి బంధుమిత్రులు, అభిమానులు పాల్గొన్నారు.

# మేధో యోధుడు కేశవరెడ్డి



అవి ఎనభై తొంభయ్యవ దశాబ్దాలు. ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్‌లో కరుకుదనం. చురుకు దనం కదంతొక్కుతున్న రోజులు. ఒక్కంగుళం ముందుకెళ్ళాన్నా ఒక్కో యుద్ధంలో గెలిచి తీరాల్సిన రోజులు. యుటియఫ్ సభల్లో సమావేశాల్లో కళలూ, సాహిత్యం గుభాళి స్తుండిన రోజులు.

అప్పుడు రాష్ట్ర బాధ్యతల్లో ముగ్గురం సాహితీ మిత్రులం వుండే వాళ్ళం. మాలో పండితోద్దండుడూ, హాస్య చతరుడూ నరహరి గారు. తలమీద వెంట్రుకలకన్నా తలలోగల ఆలోచనలు దండిగా దట్టించుకొన్న వాడు కేశవరెడ్డి, ఇక నేను వాళ్ళిదరి కన్నా చిన్న వాణ్ణి కాకుంటే కొంచెం మాటకారిని!

కేశవరెడ్డి వయస్సులో నాకంటే పదేళ్ళకంటే పెద్దవాడు. మంచి లెక్కల మాస్టారు. పుస్తకాల పురుగు. నాది సాహిత్య నేపథ్యం. ఆయనది సైద్ధాంతిక నేపథ్యం. చరిత్రపట్ల ఇద్దరికీ చెప్పలేనంత పిచ్చి. ఉద్యమంలో వున్నా, ఉద్యోగానంతర జీవితం నెరపుతున్నా కేశవరెడ్డి, నరహరి ఇద్దరూ తమ మొదటి వ్యాపకంగా సాహిత్య వ్యవసాయాన్నే నమ్ముకొన్నారు. నేను ఒక కాలు ఉద్యమంలో పెట్టి ఉభయచర జీవిగా ఎంత వయసొచ్చినా మిగిలిపోయిన వాణ్ణి. అందువల్ల సహజంగానే వాళ్ళ దగ్గర 'సరుకు' జాస్తి. నేర్చుకోవ ల్సిందీ, తెలుసుకోవల్సిందీ వాళ్ళనుంచి చాలా ఎక్కువ. అలా కేశవరెడ్డి నాకు గౌరవనీయ మిత్రుడు. బహుశా ఆయనకు అత్యంత ప్రేమ హృదయాల్లో నేనూ ఒకణ్ణి అనుకొంటాను. మా అనుబంధం చివరిదాకా భౌతికంగా ఎంతో దూరంగావున్నా ఇలానే గడిచింది.



వి.బాలసుబ్రహ్మణ్యం
పిడిఎఫ్ ఫ్లోర్ లీడర్

మొదటినుంచీ కేశవరెడ్డి ఎంత లోతుగా అధ్యయనం చేసేవాడో, అంత స్పష్టంగా కూడా వుండే వాడు. ఎప్పుడూ అటు ఇటూ తిరిగేవాడు కాదు. తన అభిప్రాయాన్ని కుండబద్దలు కొట్టినట్లు చెప్పేవాడు. తీవ్రంగా అవసరమైతే విభేధించేవాడు. అంతర్గత సమావేశాల్లో ఎప్పుడూ తటస్థంగా, నంగినంగిగా వుండే వాడు కాదు. కాకుంటే అతి తక్కువుగా మాట్లాడేవాడు. ఆచితూచి మాట్లాడేవాడు. నేనూ, నరహరీ పెద్దపెద్ద సభల్లో కూడా ధారాళంగా గంటలు గంటలు జనాన్ని అలరించేవాళ్ళం. కేశవ రెడ్డి ఉపన్యా సకుడు కాదు. సభల్లో సైతం ఆయన లెక్కల మాస్టారు గానే వుండేవాడు. లెక్క ప్రకారమే మాట్లాడేవాడు. నిజం చెప్పాలంటే అలా మాట్లాడ్డం నాకిప్పటికీ చేతగాలేదు. కాకుంటే కేశవరెడ్డి జంఘాల శాస్త్రి హోదా నుంచి తెలివిగా తప్పు కొన్నాడు. గళం కన్నా కలం గొప్పదన్న ధర్మ సూక్ష్మం పట్టు కొన్నాడు.

మనలో చాలా మందికి చాలా విషయాల్లో ప్రావీ ణ్యమో పాండిత్య మో వుండొచ్చు. కానీ వినడం ఒప్పుకోడం అనే లక్షణా లు బాగా తక్కువ. కేశవరెడ్డి దీనికి గొప్ప మిన హాయిం పు. ఆయన కంటే ఎంతో చిన్నవాళ్ళ ప్రసంగాల్ని ఆయన చాలా జాగ్రత్తగా వినేవాడు. రాసు కొనేవాడు కూడా అంతా అయ్యాక దగ్గరకొచ్చి ఆప్యాయంగా అభినందించేవాడు. అక్కడితో ఆగకుండా ఖచ్చితంగా వేలెత్తి చూపే వాడు. ప్రధానంగా ప్రసంగాల్లో అసలు విషయాన్ని వదిలేసి, చంక్రమణాలు చేస్తూ లోకాన్నంతా చుట్టిరావడం పట్ల కేశవరెడ్డికి తీవ్ర అభ్యంతరం వుండేది. ఈ ధోరణిని ఆయన బాగా వ్యతిరేకించేవాడు. అలాగే ఒక ప్రసంగం చేస్తే అందులోని సారమేదో శ్రోతలకు సూటిగా తాకి తీరాలని, మిగిలి తీరాలని ఆయన పట్టుబట్టేవాడు. ఇది చాలా కష్టమైన పని. అలరించడం వేరు, ఆలోచింప జేయడం వేరు.

కేశవరెడ్డి వినయానికి ఓ దృష్టాంతం చెబుతాను. ఆయన హైదరాబాద్ బుక్‌ట్రస్ట్ కోసం 'కార్టూన్లతో లెనిన్' పుస్తకాన్ని అనువాదం చేశాడు. బాలగోపాల్ గారు ఇదే సీరిస్‌లో మార్క్స్ జీవితాన్ని తర్జుమా చేశాడు. లెనిన్ జైల్లో ఉండగా ఆయనకు ఆహారంగా వండిన రొట్టెను ఇంకు బాక్సులాగా మార్చి, అందులో పాలుపోసి ఓ పుల్లతో ఆ పాలను అద్దుకొని కాగితంపై రచనలు చేసి బయటకి పంపేవాడట. మూలంలో ఈ రొట్టె "బ్లాక్‌బ్రెడ్" అని వుంది. కేశవరెడ్డి మన బేకరీ రొట్టెల్ని మనసులో పెట్టుకొని దాన్ని ""మాడిన రొట్టె" అని అనువదించాడు. వాస్తవానికి అది 'రై' ధాన్యంతో తయారుచేసిన రొట్టె. అంతేగానీ మాడిపోయింది గాదు. రష్యన్ నేపథ్యం తెలియనందువల్ల ఈ పొరపాటు జరిగింది. కానీ విమర్శకులు వూరుకోరుగదా. ఇది రాచమల్లు రామచంద్రారెడ్డి కంట్లో పడింది. ఆయన తన "అనువాద సమస్యలు" గ్రంథంలో దీన్నెత్తి చూపి తన సహజ ధోరణిలో ఉతికి ఆరేశాడు. కేశవరెడ్డి దీన్ని ఎంత హుందాగా, వినయంగా స్వీకరించా డో నాకిప్పటికీ గుర్తు. "రా.రా" చాలా గొప్పవాడు. ఆయన పట్టుకోకుంటే ఈ తప్పు తెలిసేదేకాదు" అనడంతోపాటు రా.రాతో చివరిదాకా సాన్నిహిత్యాన్ని నెరపాడు.

# రైతుల పోరాటానికి యుటియఫ్ మద్దతు

వ్యవసాయ రంగానికి, రైతాంగానికి, ప్రజలందరి ఆహార భద్రతకు నష్టంకలిగించేలా కేంద్రం తెచ్చిన మూడు వ్యవసాయ చట్టాలను మరియు విద్యుత్ సంస్కరణలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలో రైతులు చేస్తున్న వీరోచిత పోరాటానికి ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ సంపూర్ణ మద్దతు తెలియ జేసింది.

రైతులకు మద్దతుగా కార్మిక సంఘాలతో కలిసి జిల్లా కేంద్రాల్లో జరిగిన దీక్షల్లో పాల్గొని సంఘీభావం తెలియజేసింది. జిల్లా కేంద్రాలలో నిరసన ర్యాలీలు నిర్వహించింది. ఎంబి విజ్ఞాన కేంద్రంలో జరిగిన సంతకాల సేకరణ కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి, ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు, ఐక్యఉపాధ్యాయ ప్రధాన సంపాదకులు టి.ఎస్.ఎల్.ఎన్. మల్లేశ్వర రావు, గుంటూరు జిల్లా కార్యదర్శి రవి చంద్రశేఖర్ పాల్గొన్నారు.



డిసెంబర్ 8న జరగనున్న అఖిలభారత సమ్మెకు యుటియఫ్ మద్దతు తెలియజేసింది.

కేంద్ర ప్రభుత్వం రైతులతో చర్చలు జరిపి సమస్యను పరిష్కరించాలని యుటియఫ్ డిమాండ్ చేస్తుంది.

మైనేని వెంకటరత్నంగారు ఐక్యఉపాధ్యాయ ప్రారంభ సంపాదకులు. దానికి రూపం ఆయనే తెచ్చారు. ఉపాధ్యాయుల్లోని వందలమంది రచయితలతో ఆయన ఉత్తరప్రత్యుత్తరాలు నడిపే వాడు. ఆ రోజుల్లో మైనేని యుటియఫ్ త్రిమూర్తుల్లో ఒకడు. ఆయన హఠాన్మరణంతో పెద్ద అగాధం ఏర్పడింది. అప్పుడు కేశవరెడ్డి మినహా దాన్ని భర్తీ చెయ్యగలవాడు లేకపొయ్యాడు. ఆశ్చర్యకరంగా అంతట ఆజానుబాహువు మైనేని స్థానంలో పిట్టంత కేశవరెడ్డి అద్భుతంగా ఒదిగిపొయ్యారు. ఓ పదేళ్ళపాటు దీన్ని నడిపాడు. ఎక్కడా ఎవ్వరితో ఘర్షణ పడకుండా, తనకంటే ఎంతో పెద్దవాళ్ళ నడుమ ఇమిడి పొయ్యాడు. దానికోసం ఆఫీస్‌కు మకాం మార్చాడు.

## యుటియఫ్‌తో మమేకమయ్యాడు

కేశవరెడ్డి గొప్పదనం అతని మేధో కృషిలో మాత్రమే లేదు. సామాజిక ఆచరణలో వుంది. కుటుంబ విలువల్లో వుంది. తన పిల్లల్ని తన దృక్పథానికనుగుణంగా పెంచడమే గాదు వాళ్ళకి వివాహాలు కూడా అలాగే చేశాడు. కొడుకులూ కోడేళ్ళేగాదు అల్లుళ్ళు కూడా కేశవరెడ్డికి నిజమైన ప్రతిరూపాలుగావడం బహుశా మనలో చాలామందిమి చెయ్యలేని పని. ఈ విషయంలో మాత్రం కేశవరెడ్డి సతీమణిగారినే ఒక ఆకు ఎక్కువ గౌరవించాలి.

ఆయనది పరిపూర్ణ జీవితం. చిట్టచివరిదాకా ఆయన పట్టుకొన్న జండానూ, కలాన్నీ విడవలేదు. ఎరిక్ హాక్స్ ఫామ్ రచనల్లో మూడో భాగం (కాబోలు) ఆయన రాస్తూ రాస్తూనే ఒరిగిపోయ్యాడు. దాదాపు 30 అనువాదాలు – అవీ సూత్రబద్ధ తాత్వికుల అనువాదాలు ఒంటరిగా చేసిన కేశవరెడ్డి మనకు గొప్ప సిద్ధాంతసాఫల్యాన్నీ, ఉద్యమ వారసత్వాన్నీ, ఉన్నత మానవ విలువల్నీ అందించి హటాత్తుగా వెళ్ళిపొయ్యాడు.

ఇప్పుడు మనముందున్నది వాటికి మనమెంత వారసులంకాగల మన్న ప్రశ్న. దానికి నిజాయితీగా సమాధానాన్ని మనలో మనం వెతుక్కొడమే ఆయనకు మనమిచ్చే నివాళి.

(5వ పేజీ తరువాయి)

### చెన్నుపాటి ఆశయాలతో ముందుకెళ్దాం!

రాష్ట్రాలకున్న హక్కులను కూడా తొలగించి కేంద్రం చేతుల్లో రాష్ట్రాలను కీలుబొమ్మలుగా మార్చుతున్నారు.

ప్రభుత్వరంగ సంస్థలు కార్పొరేటీకరణ చేయడంతో ప్రజలపై భారాలు పడుతున్నాయి. ప్రజలు ఐక్యమై పోరాటాల్లోకి రాకుండా కుల, మత, ప్రాంత విభేదాలు రెచ్చగొడుతున్నారు.

చట్టసభల్లో బలం ఉంది ఏం చేసినా చెల్లుతుందనే పాలకులకు నేడు దేశ రాజధానిని చుట్టుముట్టి వీరోచిత పోరాటం చేస్తున్న రైతాంగ పోరాటం హెచ్చరికగా మారింది. అన్నదాతల పోరాటం అందరికీ స్ఫూర్తినిస్తోంది.

నేడు మనముందు అనేక సవాళ్ళు ఉన్నాయి. ఎన్ఇపి–2020 వల్ల విద్యారంగంలో ఏర్పడే అంతరాలు, విద్య కార్పొరేటీకరణ, కాషాయికరణ విధానాల నుండి విద్యారంగాన్ని రక్షించుకోవడం, పాత పెన్షన్ విధానం సాధించుకోవాలి. విద్యారంగంలో ఉన్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని రెగ్యులర్ చేయాలి. ఎయిడెడ్ విద్యా సంస్థల్ని కాపాడుకోవాలి. మున్సిపల్, ఐటిడిఏ, కెజిబివి, మోడల్ స్కూల్సులోని ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారంకోసం ఐక్యంగా ఉద్యమించాలి.

సమస్యల మూల కారణం అర్థం చేసుకోలేక కొందరు సంఘాలపై నిందలు వేయడం సోషల్ మీడియాలో చూస్తున్నాము. సమస్యల పరిష్కారానికి ఐక్యం కావాల్సిందిపోయి సమస్యల వారీగా సంఘాలు పెడదామని అనేవారు కూడా ఉన్నారు.

అందుకే లక్ష్మయ్యగారు చెప్పిన విషయాలు మనం గుర్తించు కోవాలి. సమాజంలో రాజకీయ, ఆర్థిక సామాజిక పరిణామాలు అధ్యయనం చేయాలి. మన సమస్యలపైనేగాక సామాజిక సమస్యలపై కూడా ఉద్యమించాలి. అప్పుడే మనకి ప్రజల్లో ఆదరణ పెరుగు తుంది. మన హక్కుల కోసం చేసే పోరాటాలు విజయవంతం అవుతాయి.

# ఉద్యోగులు - ఆదాయపు పన్ను 2020 - 21



T.S.L.N.మల్లేశ్వరరావు
ఐక్యఉపాధ్యాయ
ప్రధాన సంపాదకులు

ఆదాయపు పన్ను చట్టం-1961 సెక్షన్ 192 ప్రకారం ప్రతి ఉద్యోగి తన వేతన ఆదాయం, ఇతర ఆదాయాలు కలిపి మొత్తం ఆదాయంపై ప్రతి సంవత్సరం నిబంధనలమేరకు పన్ను చెల్లించాలి. 2020-21 ఆర్థిక సంవత్సరంనకు సంబంధించి (01.04.2020 నుండి 31.03.2021 వరకు గల ఆదాయము) ఉద్యోగులు చెల్లింపు చేయవలసిన అదాయపుపన్ను లెక్కింపులోని ముఖ్యాంశాలను పరిశీలిద్దాము.

2020-21 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆర్థిక చట్టం 2020 ప్రకారం, గత ఆర్థిక సంవత్సరంలోని ఆదాయపు పన్ను నిబంధనలలో కొన్ని మార్పులు చేయడం జరిగింది.

ఈ ఆర్థిక సంవత్సరంలో పన్ను లెక్కింపు విధానము రెండు విధాలుగా వర్గీకరించారు.

1. మినహాయింపులుగాని తగ్గింపులుగాని ఏవి వర్తించవు. పన్ను లెక్కింపు శ్లాబురేటు మార్పు చేయబడింది.
2. మినహాయింపులు, తగ్గింపులు గతంలో మాదిరిగానే వర్తిస్తూ గత సంవత్సరం విధంగానే ఆదాయపుపన్ను రేట్లు కొనసాగింపు.

పై రెండింటిలో ఉద్యోగి తనకిష్టమైన దానిని ఎన్నుకోవచ్చు.

**మొదటి విధానం (సెక్షన్ 115 బిఏసి) :** ఈ విధానంలో మినహాయింపులు గాని తగ్గింపులు గాని ఏవి అనుమతించబడవు.

**పన్ను లెక్కింపు పట్టిక**

| ఆదాయం 2.5 లక్షల వరకు | పన్ను లేదు |
|---|---|
| 2.5లక్షల నుండి 5లక్షల వరకు | 5% |
| 5 లక్షల నుండి 7.5 లక్షల వరకు | 12500+5 లక్షలు దాటిన ఆదాయంపై 10% |
| 7.5 లక్షల నుండి 10 లక్షల వరకు | 37500+7.5 లక్షలు దాటిన ఆదాయంపై 15% |
| 10లక్షల నుండి 12.5 లక్షలవరకు | 75000+10లక్షలు దాటిన ఆదాయంపై 20% |
| 12.5 లక్షలనుండి 15లక్షల వరకు | 125000+12.5లక్షలు దాటిన ఆదాయంపై 25% |
| 15 లక్షలపైన | 187500+15 లక్షలు దాటిన ఆదాయంపై 30% |

**రెండవ విధానం :** ఈ విధానంలో తగ్గింపులు / మినహాయింపులు గత సం॥ మాదిరిగానే ఉన్నాయి. వాటిని పరిశీలిద్దాం.

I. **వేతనాదాయంగా పరిగణించే అంశాలు:**

1. మూలవేతనము, డి.ఎ., హెచ్.ఆర్.ఎ., సి.సి.ఏ, ప్రోత్సాహిక ఇంక్రిమెంట్లు, ఐ.ఆర్. 2 వేతనబకాయిలు, వేతన అడ్వాన్స్, 3. పెన్షన్, 4.సరెండర్ లీవు, 5.బోనస్, 6.నూతన పెన్షన్ పథకంలో ప్రభుత్వ వాటా. 7. మెడికల్ రీయింబర్స్‌మెంట్ 8.బ్యాంక్ డిపాజిట్ల పై వడ్డీ, ఎన్ఎస్‌సి సర్టిఫికెట్లపై వడ్డీ

II. **వేతనాదాయంగా పరిగణించబడని అంశములు:**

1. గ్రాట్యూటీ, 2.కమ్యూటెడ్ పెన్షన్, 3.యల్.టి.సి., 4.పి.యఫ్ నుండి చెల్లింపులు, 5.టూర్/ట్రాన్స్‌ఫర్ టి.ఎ., డి.ఎ., 6. రిటైరైన తదుపరి సంపాదిత, అర్థజీతపు సెలవు నగదు, 7 కన్వేయన్స్ అలవెన్సు, 8. ఎడ్యుకేషన్ అలవెన్స్.

III. **మినహాయింపు / తగ్గింపు లభించే అంశాలు:**

**1. హెచ్.ఆర్.ఎ.:** సెక్షన్ 10 (13ఎ):(ఎ) వాస్తవంగా పొందిన హెచ్.ఆర్.ఎ.(బి) వేతనంలో 10 శాతం కంటే అదనంగా చెల్లించిన ఇంటి అద్దె అనగా చెల్లించిన అద్దె - (మూలవేతనం + డిఎ) × 10% (సి) వేతనంలో 40 శాతం (మెట్రో నగరాలైతే 50%) ఈ మూడింటిలో తక్కువైన మొత్తం, ఆదాయం నుండి తగ్గించబడుతుంది.

**గమనిక:** 1. స్వంత ఇంటిలో నివసిస్తుంటే హెచ్ఆర్ఎ మినహాయింపు వర్తించదు. హెచ్ఆర్ఎ నెలకు రూ.3000/-ల పైన ఉంటే రశీదు జతపరచాలి. 2. వాస్తవంగా చెల్లించిన ఇంటి అద్దె సంవత్సరానికి లక్ష రూపాయలకు మించితే ఫారం 12 బిబి సమర్పించాలి.

**2. స్టాండర్డ్ డిడక్షన్:** సెక్షన్ 16 (1ఎ) మరియు 17(2)(8) క్లాజు 5 ప్రకారము ఉద్యోగులకు స్టాండర్డ్ డిడక్షన్ రూ.50,000/-కు వర్తిస్తుంది. ఇది ఉద్యోగు లందరితోపాటు పెన్షనర్‌లకు కూడా వర్తిస్తుంది.

**3. వృత్తి పన్ను:** సెక్షన్ 16 (iii) ప్రకారం ఉద్యోగి ఆ సంవత్సరంలో పన్నుగా చెల్లించిన మొత్తం ఆదాయం నుండి తగ్గించబడుతుంది.

**4. ఎ) గృహ నిర్మాణ అప్పు: (సెక్షన్ 24) :** స్వంత ఇంటి నిర్మాణం కోసం తీసుకున్న అప్పుపై చెల్లించే వడ్డీ పరిమితిని గరిష్టంగా 2013-14 సంవత్సరం వరకూ లోను తీసుకున్న వారికి రూ॥1,50,000ల వరకు మరియు 2014-15 ఆర్థిక సంవత్సరం నుంచి లోను తీసుకున్న వారికి రూ॥ 2,00,000/-ల వరకూ మినహాయింపు ఇస్తారు.

**బి) సెక్షన్ 80ఇఇ:** 1.4.2016 నుంచి 31.3.2017 వరకూ 35లక్షల లోపు ఇంటి లోన్ మొదటిసారి తీసుకున్న వారికి రూ50,000/- వరకూ వడ్డీని అదనంగా మినహాయింపు ఇస్తారు.

**సి) సెక్షన్ 80ఇఇఏ:** ఈ ఆర్థిక సంవత్సరంలో అనగా 1.4.2019 నుంచి 31.3.2021 వరకూ ఇంటి లోను మొదటి సారి తీసుకున్నవారికి ఇంటి విలువ రూ॥45లక్షల లోపు ఉన్న ట్లయితే రూ॥ 1,50,000/- వరకూ వడ్డీని సెక్షన్ 80ఇఇఎ ప్రకారంగా అదనంగా మినహాయింపు ఇస్తారు.

ఇల్లు అద్దెకు ఇచ్చినచో, వాస్తవంగా పొందే అద్దె ఆదాయం నుంచి నీటిపన్ను,ఇంటిపన్నుల వంటి మున్సిపల్ టాక్సులు మరియు అద్దెద్వారా వచ్చిన ఆదాయంలో 30% వరకూ మరమ్మతులు మెయింటెనెన్స్ ఖర్చులను తీసివేసి ఆదాయంగా పరిగణించాలి.

**సెక్షన్ 80ఇఇబి మినహాయింపు :** ఈ ఆర్థిక సంవత్సరంలో 1.4.2019 నుంచి 31.03.2023 వరకూ ఏదైనా ఎలక్ట్రిక్ వాహనాన్ని లోనుపై కొనగోలు చేసినట్లయితే వడ్డీ రూ॥1,50,000/- వరకూ మినహాయిస్తారు.

**పెన్షనర్లకు ఇంటి అద్దె మినహాయింపు (సెక్షన్ 80జిజి) :** హెచ్ఆర్ఏ లేని వారికి, పెన్షనర్లకు ఈ సెక్షన్ క్రింద మినహాయింపు వర్తిస్తుంది. సదరు వ్యక్తికి గాని, స్పౌజ్‌కి గాని, మైనర్ పిల్లల పేరిటగాని స్వంత ఇల్లు ఉండరాదు. ఫారం 10బిఏలో డిక్లరేషన్ ఇవ్వాలి.

వీరికి 1) ఆదాయంలో 10%కన్న అధికంగా చెల్లించిన ఇంటి అద్దె 2) మొత్తం ఆదాయంలో 25%
3) నెలకు రూ.5000/-లు లలో ఏది తక్కువైతే అది మినహాయింపు పొందవచ్చు.

5. **సెక్షన్ 80 సి క్రింద తగ్గింపులు:** 1. ఎల్ఐసి ప్రీమియం (పాలసీ మొత్తంలో 10% గరిష్ట పరిమితి మరియు అంగవికలురు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులైతే 15%గరిష్ఠ పరిమితితో) 2. పిఎఫ్ చందా, 3.నేషనల్ సేవింగ్ సర్టిఫికెట్ (8వ ఇష్యూ) 4.యుటిఐ యూనిట్ లింక్‌డ్ ఇన్సురెన్ ప్లాన్ 5. ఎల్ఐసి ధనరక్ష మ్యూచువల్ ఫండ్ 6.సెక్షన్ 10(23డి) ననుసరించి అనుమతించబడిన మ్యూచువల్ ఫండ్ 7.గృహనిర్మాణము లేక కొనుగోలుకై ప్రభుత్వం/ బ్యాంక్‌లు/ ఎల్ఐసి/ నేషనల్ హౌసింగ్‌బ్యాంక్ నుంచి పొందిన అప్పులు తీర్చుటకు తిరిగి చెల్లించిన అసలు 8. ఇద్దరు పిల్లలకు చెల్లించిన ట్యూషన్ ఫీజు, 9.ఈక్విటి లింక్‌డ్ సేవింగ్స్ స్కీమ్‌లలో పెట్టుబడి 10.అనుమతించబడిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ బాండ్స్, 11.పెన్షన్ ఫండ్ 12.పోస్టాఫీసులోగానీ లేదా ఏదైనా షెడ్యూల్ బ్యాంకులో కనీసం 5 సంవత్సరాల ఫిక్స్‌డ్ చేసిన టర్మ్‌డిపాజిట్లు, 13.సీనియర్ సిటిజన్స్ సేవింగ్స్ స్కీం 2004.

6. **సెక్షన్ 80 సిసిసి:** ఎల్ఐసి / కేంద్ర ప్రభుత్వం గురించిన పెన్షన్ స్కీమ్‌కు చెల్లించిన కంట్రిబ్యూషన్.

7. **సెక్షన్ 80 సిసిడి (I) :** నూతన పెన్షన్ స్కీమ్‌కి (కంట్రి బ్యూటరీ పెన్షన్ స్కీమ్) వేతనంలో చెల్లించిన 10 శాతం కంట్రిబ్యూషన్.

**గమనిక:** పైన తెలిపిన 5,6,7 లకు చెందిన 80 సి, 80 సిసిసి, 80 సిసిడి(1) సెక్షన్‌ల క్రింద కలిపి మొత్తం 1.5 లక్ష గరిష్ట పరిమితి వరకు మాత్రమే మినహాయింపు వర్తిస్తుంది.

**80 సిసిడి (1బి) :** కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్‌కి చెల్లించిన మొత్తం గరిష్టంగా మరొక రూ.50,000/-లను అదనంగా మినహాయింపు పొందవచ్చు. ఇది సేవింగ్స్ మాత్రం రూ.1,50,000/-లకు అదనం. కాంట్రిబ్యూటరీ పెన్షన్‌కు చెల్లించిన మొత్తం 80 సిసిడి(1) & (1బి) లలో విభజించి చూపుకోవచ్చు.

8. **విరాళములు: (సెక్షన్ 80జి):** ముఖ్యమంత్రి/ ప్రధానమంత్రి సహాయనిధికి చెల్లించే మొత్తం 100% కు, అనుమతించిన మత/ స్వచ్ఛంద సంస్థలకు / రాజకీయ పార్టీలకు ఇచ్చిన విరాళాలలో 50 శాతం వరకు ఆదాయం నుండి మినహాయింపు లభిస్తుంది.కానీ సెక్షన్ 80 డిడిబి మరియు 80జి క్రింద మినహాయింపు చేసే అధికారం డిడివోలకు లేదు. ముందుగా పన్ను చెల్లింపు చేసి, ఈ-ఫైలింగ్ చేసే సందర్భంలో రీఫండ్ కోరాలి.

9. **వైద్యఖర్చులు: (సెక్షన్ 80 డిడిబి) :** ఉద్యోగిగానీ, తనపై ఆధారపడ్డ వారికి దీర్ఘకాలిక వ్యాధుల చికిత్స నిమిత్తం చేసిన వాస్తవ ఖర్చులో రూ.40,000/-ల వరకు (60 సం॥ దాటిన వారికి 1,00,000/ -లు) మినహాయింపు కలదు. ఈ మినహాయింపు కొరకు 10(1) ఫారంలో ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న పి.జి., డిగ్రీ కలిగిన స్పెషలిస్టు డాక్టర్ ధృవపత్రము జతచేయాలి.

10. **మెడికల్ ఇన్సూరెన్స్ ప్రీమియం: (సెక్షన్ 80 డి):** ఉద్యోగి, భార్య/ భర్త, పిల్లలకై చెల్లించిన ప్రీమియం రూ.25,000/-, తల్లిదండ్రులకై చెల్లించిన ప్రీమియం 25,000/- ల వరకు (సీనియర్ సిటిజన్స్ అయితే 50,000ల వరకు మినహాయింపు వర్తిస్తుంది.ఉద్యోగి,భార్య/భర్త మరియు ఆధారితులు ప్రివెంటివ్ హెల్త్ చెక్‌అప్ నిమిత్తం రూ॥5000/- ల వరకూ పైన పేర్కొన్న గరిష్ట పరిమితిలకు లోబడి పన్నునుంచి మినహాయింప బడుతున్నది. ఇహెచ్ఎస్ క్రింద మినహాయింపబడుతున్న రూ.90/- మరియు 120/-లు ఈ సెక్షన్‌క్రింద మినహాయించు కోవచ్చు.

11. **వికలాంగ ఉద్యోగికి ప్రత్యేక తగ్గింపు:** (సెక్షన్ 80 యు) వైద్యాధికారి యిచ్చిన ధృవ పత్రమును బట్టి 40 % వైకల్యం గల వారికి రూ. 75వేలు, 80% కన్న ఎక్కువ వైకల్యము కలవారికి రూ.1,25,000/-లు వరకు మినహాయింపు వర్తిస్తుంది.

12. **వికలాంగులైన ఆధారితుల ఖర్చు:** (సెక్షన్ 80 డిడి): మానసిక/ శారీరక/ వైకల్యము గల ఆధారితుల వైద్యం, నిర్వహణ పోషణకై చేసిన ఖర్చులను రూ.75,000/- ల వరకు మినహాయింపు లభిస్తుంది. తీవ్ర వైకల్యమైతే, 125000/-ల వరకు మినహాయింపు వర్తిస్తుంది.

13. **విద్యారుణం:** (సెక్షన్-80ఇ) ఉద్యోగి, భార్య/భర్త, పిల్లల ఉన్నత చదువులకై తీసుకున్న అప్పుపై చెల్లించిన వడ్డీని ఆదాయంలో నుండి 8 సం॥ల వరకు లేదా అప్పు తీరే వరకు ఏది ముందైతే అప్పటి వరకు మినహాయింపు వర్తిస్తుంది.

14. **సేవింగ్స్ ఖాతాలో నిల్వపై వచ్చిన వడ్డీ మినహాయింపు:** పొదుపు ఖాతాలో నిల్వవున్న సొమ్ముపై వచ్చిన వడ్డీ రూ.10,000/-ల వరకు మినహాయింపు ఉంటుంది. (సెక్షన్ 80 టిటిఏ)
సీనియర్ సిటిజన్‌లు అయితే ఎఫ్‌డి మరియు ఆర్‌డిలపై వచ్చిన వడ్డీ గరిష్టంగా రూ.50,000/-ల వరకు మినహాయింపు కలదు. (సెక్షన్ 80 టిటిబి)

IV. **పన్ను రేట్లు:** పైన తెలిపిన III అంశములోని 1 నుండి 14 అంశము వరకు మినహాయింపులన్నిటిని మొత్తం ఆదాయం నుండి తీసివేసిన తర్వాత మిగిలిన మొత్తం (పన్ను విధించిన దగిన ఆదాయం) నకు కింద తెలిపిన విధంగా పన్ను లెక్కించాలి.

| వ.సం. | పన్ను విధించదగిన ఆదాయం | పన్ను |
|---|---|---|
| 1. | 2.5 లక్షల వరకు | లేదు |
| 2. | 2.5లక్షల నుండి 5లక్షల వరకు | 5% |
| 3. | 5లక్షల నుండి 10లక్షల వరకు | 12,500 + 5 లక్షలు దాటిన ఆదాయంపై 20% |
| 4. | 10 లక్షల పైన | 1,12,500+10 లక్షలు దాటిన ఆదాయంపై 30% |

**పన్ను రిబేటు:** పన్ను విధించదగిన ఆదాయం 5 లక్షలలోపు ఉన్నట్ల యితే పై పట్టిక ప్రకారం లెక్కించిన పన్నులో గరిష్టంగా 12,500/- వరకు రిబేటు ఇస్తారు (సెక్షన్ 87ఎ).

**విద్యాసెస్సు:** రిబేటు పోను మిగిలిన పన్ను పై 4% వైద్య మరియు విద్యా సెస్సు విధించబడుతుంది.

VII. **ఫారం 10ఇ :** గత సంవత్సరాలకు సంబంధించిన అరియర్స్ (డి.ఎ మరియు పి.ఆర్.సి వంటివి) ఈ ఆర్థిక సంవత్సరంలో డ్రా చేసి యున్నచో ఆ సంవత్సరాలకు సంబంధించిన మొత్తమును ఆయా సంవత్సరాలలో చూపిస్తూ ఫారం 10ఇ సమర్పించి పన్ను మినహా యింపు పొందవచ్చు.

# పిల్లలు నేర్చుకోవడంలో పాఠశాల పాత్ర ఎంత?

యం. కేదార్ కుమార్
విన్నమాల, నెల్లూరు జిల్లా

పిల్లవాడు బడిలో చేరితే చాలు. సర్వం వచ్చేస్తుందని మనందరి నమ్మకం. పిల్లల శక్తియుక్తులకు, అభిరుచులకు తగినట్లు బడి లేదనే సంగతి చాలామందికి తెలియదు. అంతేగాదు పిల్లల్లో వున్న సహజ శక్తులు, సృజనాత్మకత అణగారిపోయేటట్లు బడి చేస్తున్నది. పిల్లల పట్ల బడి చాలా మొరటుగా వ్యవహరిస్తున్నది. బడి చెప్పినట్లు చేయమని పిల్లల్ని బలవంతం చేస్తున్నది. అందరూ ఒకలాగా వుండాలని, ఒకేలా ఆలోచించాలని భావిస్తున్నది. ఇందుకు సంబంధించి నా స్వీయ అనుభవం వివరిస్తాను.

నేను ఒక టీచర్ని. ఒక విద్యార్థి తండ్రిని కూడా. మావాడు పుట్టినప్పటి నుండి వేరే ఊళ్లో అమ్మమ్మ దగ్గరే పెరగడం వల్ల బాగా గారాబానికి అలవాటయిపోయాడు. అందరూ 3సంIIలు నిండగానే స్కూలు బ్యాగుతో స్కూలుకు తయారయితే .. ఈ పిల్లాడు మాత్రం నేను స్కూలుకు వెళ్ళనంటే వెళ్ళనని మారాం చేయసాగాడు... "పాపం ..పోనీలే చంటి పిల్లాడు కదా!.. ఇపుడే స్కూలుకు వెళ్ళి ఐ.ఎ.యస్.లు చదవాలా?" అనుకున్నాం. ఐదేళ్ళ వరకూ ఇంట్లోనే ఉండి పోయాడు... సరిగా ఈ సమయంలోనే ల్యాప్‌టాప్ ఆకర్షించింది. ఈ పిల్లాడిని.. ఇక చెప్పేదేముంది? పిల్లాడి వయసెంతనే విషయం ప్రక్కన పెడితే... ల్యాప్ట్యాపే వాడి పూర్తి లోకంగా మారిపోయింది. అందులో వాడికి తెలియని విషయం అన్నది లేకుండా ఉండేంతగా అది దగ్గరయింది వాడికి.

"ఐదేళ్ళు వస్తున్నా స్కూలుకు వెళ్ళకుండా.. ఈ ల్యాప్ట్యాప్ లోకమేంటి వీడికి?.." అన్న మా అందరి అందోళనా ఫలితంగా ఎట్టకేలకు వాడు స్కూలులో చేరవలసి వచ్చింది అత్యంత అయిష్టంగా. స్కూలులో చేరాడన్న మాటే గాని,.. వాడి ధ్యాసంతా ఇంటి మీదే... ఇంటిలోని ల్యాప్‌టాప్ మీదే... అందుకే స్కూలు టీచర్సుకు... ఆయాకు.. తన తోటి పిల్లలకు ఏవేవో చెప్పి.. మస్కాకొట్టి మరీ ఇంటికి వచ్చేసి ల్యాప్‌టాప్‌తో ఆడుకునేవాడు. ఈ విధంగానే స్కూలు ఎగ్గొట్టి ... ల్యాప్‌టాప్‌లోనే అనేక కొత్త విషయాలు నేర్చుకుంటూ ప్రైమరీ ఎడ్యుకేషన్ దాటేశాడు.

హైస్కూలు స్థాయికి రాగానే వాడిని వాళ్ళ అమ్మమ్మ తను ఉన్న ఊరిలోనే టీచరుగా పనిచేసే స్కూల్లోనే జాయిన్ చేసుకుంది. ఎంత అమ్మమ్మ టీచరయినా వాడి లోకమూ మారలేదు. వాడి వైఖరీ మారలేదు... కానీ ఒక విషయంలో మాత్రం ఆమె చాలా సంతోషపడేది. వాళ్ళ కొలీగ్స్ "మీ మనవడు నెలకు ఒక్క రోజు వచ్చినా క్లాస్‌లో చాలా షార్ప్‌గా ఉంటాడు మేడం.. అందరి కంటే ముందుగా సమాధానం చెపుతాడు.. మాకు తెలియని విషయాలు కూడా చాలా చెపుతాడు!" అని అన్నప్పుడు మాత్రం ఆమె హృదయం పొంగిపోయేది.. కానీ ఇలాంటి ఆనందాలు ఎన్ని ఉన్నా... ప్రతి స్కూలుకూ పరీక్షలనీ.. అసైన్‌మెంట్సనీ .. కొన్ని ఫార్మాలటీస్ ఉంటాయి కదా! చివరికి వీటికి కూడా వాడు గైర్హాజరు అవడం ఆమెకూ సమస్యాత్మకంగానే మారింది.. ఇక లాభం లేదనుకుని వాడిని అనేక రకాలుగా భయపెట్టడం .. బెదిరించడం ప్రారంభించింది. .. ఊహించని ఈ పరిణామాలకు వాడు అమ్మమ్మకు ఎదురు తిరగడం మొదలు పెట్టాడు. ఇక అమ్మమ్మ దగ్గరే చదవనని తెగేసి చెప్పి నా దగ్గరకే వచ్చేశాడు.

ఇలా మా వాడు నా దగ్గరకు వచ్చినపుడు 9వ తరగతి చదువుతున్నాడు... నా దగ్గరకు వచ్చాక కూడా నేను వాడిని స్కూలుకు పంపించడానికి చేసిన అనేక ప్రయత్నాలు విఫలమయ్యాయి. ఒక టీచర్‌గా పిల్లల సైకాలాజీ తెలిసినప్పటికీ నేనుకూడా ఒక తండ్రినే గదా! తండ్రిగా బాధబడక పోలేదు. అయితే అందరి పేరెంట్స్‌లా నేనయితే దిగులు పడలేదు గానీ... ఈ సమస్యకు మాత్రం ఏదో ఒక పరిష్కారం ఉందని బలంగా నమ్మేవాడిని.

ఇలాంటి వైఖరిలో ఉన్న పిల్లాడు 10వ తరగతికి వెళ్ళాక స్కూల్లో జరిగే ఎక్స్‌ట్రా క్లాసులు.. ఎగ్జామినేషన్స్‌కి అస్సలు తట్టుకోలేడని నాకు అర్థం అయిపోయింది. అందుకే బాగా ఆలోచించి వాడిని ఓపెన్ స్కూల్ సొసైటీలో చేర్చి 10వ తరగతి పరీక్షలు ప్రైవేటుగా రాయించాలని నిర్ణయించుకున్నాను. ఇది తప్ప వాడికి ఇక ఏ మార్గమూ లేదని నాకు అర్థం అయింది.

నా నిర్ణయం వినగానే మొదట ఇంట్లో వాళ్ళే వ్యతిరేకించారు. "ఎంత రాయిల్‌గా చదవవలసిన వాడు? ..ఇలా చేసి వాడి జీవితాన్ని నాశనం చేస్తావా?.."అని ఎద్దేవా చేశారు.పోనీ అని మా స్కూల్లో మా టీచర్స్‌ని అడిగి చూశాను.. " నువ్వొక టీచరువయి ఉండి.. పిల్లాడి చేత ప్రైవేటుగా చదివిస్తావా?.." అని ఒకింత హేళనగానే మాట్లాడారు... అందరూ నా లోని టీచరుని చూస్తున్నారే గాని.. నాలోని ఒక తండ్రి హృదయాన్ని చూడలేకున్నారని నాకు చాలా బాధవేసింది ఆ క్షణంలో.. అలా బాధపడుతున్న క్షణంలో మా ఇంగ్లీషు సార్ మాత్రం "సర్! ఒక తండ్రిగా మీ ఆవేదనను నేను అర్థం చేసుకోగలను.. మీరు తీసుకున్న నిర్ణయం చాలా కరెక్టు సార్! మీ పిల్లాడిని ఓపెన్ స్కూల్లోనే చేర్చండి! వాడి జీవితం తప్పక బాగుపడుతుంది!" అని అన్న మాటలు నాకు విపరీతమైన ధైర్యాన్నిచ్చాయి.. ఇక నేను ఏమీ ఆలోచించదలుచుకోలేదు...వెంటనే మా వాడిని ఓపెన్ స్కూలులో జాయిన్ చేశాను.

మా వాడికి ఉన్న సహజమైన తెలివి వల్లనో.. నెట్ ద్వారా సంపాదించిన పరిజ్ఞానం వల్లనో.. కాస్తా నా శిక్షణ కూడా దానికి తోడవడం వల్లనో వాడు ఓపెన్ స్కూలు పదవ తరగతి పరీక్షలు 8.9 గ్రేడుతో పాసయ్యాడు...నా సంతోషం అంతా ఇంతా కాదు..ఒక నా సమస్య తీరి పోయిందనుకున్నాను. కానీ విచిత్రంగా ఇంకొక సమస్య ఇక్కడే మొదలయింది నాకు.

ఇంటర్మీడియట్‌లో చేరుతాడనుకున్న వాడు నాకు పెద్ద షాకే ఇచ్చాడు.. "నాన్నా ! అందరూ చదివినట్లు నేను యం.పి.సిలు. .. బై.పి.సిలు చదవను..నన్ను ఏదైనా కంప్యూటర్ కోర్సులో చేర్చు!" అని అడిగాడు. అంతే! ఇక చేసేదేముంది?... ఇంటర్మీడియట్‌లో కంప్యూటర్ కోర్సులు ఏఏ కాలేజీలు ఆఫర్ చేస్తున్నాయో! తెలుసుకునేందుకు మళ్ళీ నా సెర్చింగ్ మొదలయింది. మొత్తం నెల్లూరు... తిరుపతి.. లాంటి అన్నీ నగరాల్లోనూ ఏ కాలేజీ..ఇంటర్‌లో ఏలాంటి కంప్యూటర్ కోర్సును ఆఫర్ చేయడం లేదని అర్థమయింది. అంటే ఇలాంటి పిల్లలు ఉంటారని ఇంకా ఏ ప్రభుత్వమూ.. ఏ కాలేజీ ఊహించలేదని అర్థమయింది. ఒక రకంగా ఇది ఎవరి వైఫల్యమో? అర్థం కాని పరిస్థితి! నాకు.

మరి నా అదృష్టమో.. మా వాడి అదృష్టమో!.. మొత్తం మీద ఒక వొకేషనల్ కాలేజిలో సి.యస్.ఇ. (కంప్యూటర్ సైన్స్ & ఇంజనీరింగ్) కోర్సు ఉందని తెలిసింది. .. అంతే ! ఇక మా వాడి ఆనందానికి అవధుల్లేవు... వెంటనే ఆ కోర్సులో చేరిపోయాడు... ఈ కోర్సులో చేరడమే ఆలస్యం ! .. వాడి వైఖరి పూర్తిగా మారిపోయింది.. ప్రతి రోజూ క్రమం తప్పకుండా కాలేజీకి వెళ్ళనారంభించాడు (ప్రతిరోజూ వెళ్ళవలసిన అవసరం లేకపోయినా..) అనతి కాలంలోనే అన్నీ కంప్యూటర్ లాంగ్వేజస్ నేర్చుకున్నాడు. వాళ్ళ కంప్యూటర్ మేడం గారికి ప్రియ శిష్యుడయి ఆమెకు కూడా తెలియని సాఫ్ట్‌వేర్స్ ఆమెకు డౌన్‌లోడ్ చేసిచ్చేవాడు.. అలానే ఆడుతూ... పాడుతూ... ఇంటర్‌ని 9.2 జి.పి.ఎ. తో వాడు పాసయిపోయాడు.

వాస్తవంగా తనకు ఏ సబ్జెక్టులో ఆసక్తి ఉందో.. దేనిలో మంచి పరిజ్ఞానం ఉందో ఆ సబ్జెక్టులోనే ఇంటర్‌ను పూర్తి చేసిన వాడికి... డిగ్రీలో ఏనిమేషన్ కోర్సు చేయాలన్న తపన పెరిగిపోయింది. అంతే! ఇక చెప్పేదేముంది? డిగ్రీలో యానిమేషన్ కోర్సులను ఏఏ యూనివర్సిటీలు ఆఫర్ చేస్తున్నాయో తెలుసుకునేందుకు నా సెర్చింగ్ మళ్ళీ మొదలయింది. ఏది ఏమైనా .. అదృష్టవశాత్తు **VIT**, వెల్లూరు (Vellore Institute of Technology)లో సీటు రావడం.. ప్రస్తుతం ఫైనలియర్‌కి రావడం కూడా జరిగిపోయింది.

ఇలా..మా వాడి జీవితాన్ని తలుచుకున్నపుడల్లా నాకు చాలా ఆశ్చర్యం వేస్తుంది.. వాడి ద్వారా నేను నేర్చుకున్న జీవిత పాఠాలను అందరికీ ఎలుగెత్తి చెప్పాలనిపిస్తుంది.

– పిల్లలకు పాఠశాల మాత్రమే పాఠాలు నేర్పదు... జీవితంలోని ప్రతి వస్తువూ.. ప్రతీ అనుభవమూ పాఠాలను నేర్పిస్తుంది.

– పిల్లలు ఇలా సహజంగా ... ఆసక్తికరంగా .. శాస్త్రీయంగా నేర్చుకున్న ఏ జ్ఞానమైనా వారిని విజయవంతంగా మంచి భవిష్యత్తు వైపు నడిపిస్తుంది.

– మనం చెప్పేదే పిల్లలు వినాలి అనే వాదన చాలా తప్పు... వాళ్ళు చెప్పేది కూడా మనం వినడానికి సిద్ధపడితేనే మంచి ఫలితాలుంటాయి. లేదంటే వాళ్ళ భవిష్యత్తు అగమ్యగోచరంగా మారుతుంది.

**REVISED SCHEDULE FOR TRANSFER COUNSELLING OF TEACHERS & HEAD MASTERS**
**(As per the amendment issued by the Government vide G.O Ms.No.59 dated 24-11-2020)**

| Sl. No. | Activity | From | To | No.of days |
|---|---|---|---|---|
| 1 | Verification of applications through online | 28-11-2020 | 29-11-2020 | 2 |
| 2 | Display of provisional Seniority lists based and entitlement points on website | 30-11-2020 | 02-12-2020 | 3 |
| 3 | Submission of uploaded objection in the website and the proof if any to the District Educational Officer | 03-12-2020 | 04-12-2020 | 2 |
| 4 | Redressal of objections/replies posted on website by District Educational Officer with the approval of Joint Collector (Development) | 05-12-2020 | 07-12-2020 | 3 |
| 5 | Display of final seniority list with performance points and entitlement points in website | 08-12-2020 | 10-12-2020 | 3 |
| 6 | Submission of online web option by the Headmaster/teacher | 11-12-2020 | 15-12-2020 | 5 |
| 7 | Display of final allotment places list. | 16-12-2020 | 21-12-2020 | 6 |
| 8 | Reviewed final allocation if any technical issues arose | 22-12-2020 | 23-12-2020 | 2 |
| 9 | Display of transfer orders on the web and downloading | 24-12-2020 | | 1 |
| TOTAL | | | | 27 |

– పిల్లలు పాఠశాల వయసులో.. పాఠశాలకు వెళ్ళడం లేదంటేఈ నిందను పూర్తిగా పిల్లల మీదే రుద్దకూడదు.. ఈ సమయంలోనే కాస్త ఓపికగా .. పిల్లల మనసును అర్థం చేసుకుంటూ.. సమస్యకు గల కారణాలు.. పరిష్కారాలను విశ్లేషించగలగాలి.. ఇవన్నీ జరగాలీ అంటే మనం మొదట మన పిల్లల్ని నమ్మగలగాలి... పిల్లల్ని మనం నమ్మగలిగితేనే మిగిలినవన్నీ అప్రయత్నంగానే జరిగిపోతాయి.

తమ పిల్లలు పాఠశాలలకు రెగ్యులర్‌గా వెళ్ళడం లేదు అని చింతించే తల్లిదండ్రులు ఈ రోజు చాలా మందే వున్నారు. కానీ ఈ సమస్యను చాలా యుక్తిగా ... సమయస్ఫూర్తితో పరిష్కరించుకో గలిగితే మళ్ళీ అదే పిల్లలు ఇలా చాలా అద్భుతాలనే చేయగలరు అనేందుకు నా అనుభవం ఒక తార్కాణం.. అలాంటి తల్లిదండ్రుకు నా అనుభవం ఉపయోగపడాలన్నదే నా ఆశ... ఆకాంక్ష కూడా!




# మానవ హక్కులు ప్రాధాన్యత

డిసెంబర్ 10 ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా

మానవజాతి చరిత్రలో వ్యక్తిగత ఆస్థి పుట్టుక, రాజ్యం ఆవిర్భావంతో అణచివేత ప్రారంభమై, హక్కులు ఉద్యమాలు, పోరాటాలకు నాందిపలికినది. వందలాది సంవత్సరాల క్రితమే 'స్పార్టకస్' అనే బానిస నాయకత్వంలో బానిసల హక్కుల కోసం పోరాటం జరిగినది. ఆర్థిక, సామాజిక, రాజకీయ అణచివేత హక్కులు ఉద్యమాలకు ప్రేరణ అయినది. 1215లో బ్రిటిష్ ప్రజలు "మాగ్నాకార్టా" (హక్కుల పత్రం) ద్వారా రాజును హక్కులకోసం డిమాండ్ చేశారు. 1688లో బ్రిటిష్ విప్లవం, 1776 అమెరికన్ విప్లవం, 1789 ఫ్రెంచ్ విప్లవాలు ప్రజల రాజకీయ, పౌర హక్కుల ప్రాధాన్యతను తెలిపాయి. 1917లో జరిగిన రష్యన్ విప్లవం ఆర్థిక హక్కుల ఎజెండాను ముందుకు తెచ్చినది. అమెరికా రాజ్యాంగంలో 'బిల్ ఆఫ్ రైట్స్' పేరుతో తొలి సారిగా లిఖితపూర్వకంగా కొన్ని హక్కులు చేర్చారు. భారత రాజ్యాంగం లో 3వ భాగంలో ప్రాథమిక హక్కులు పేరుతో హక్కులను చేర్చారు. హక్కుల ఉద్యమాలలో కొన్ని చోట్ల రాజకీయ హక్కులకోసం, మరికొన్ని చోట్ల పౌరహక్కులు, ఆర్థిక హక్కుల కోసం ఉద్యమాలు జరుగుతుంటే ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలలో సామాజిక హక్కులు, సాంస్కృతిక హక్కులు, పర్యావరణ హక్కుల కోసం పోరాటాలు, ఉద్యమాలు జరుగుతున్నాయి.


కె.యస్.లక్ష్మణరావు
శాసనమండలి సభ్యులు

### మానవ హక్కుల ప్రకటన 1948

1948 డిసెంబర్ 10న ఐక్యరాజ్య సమితి సాధారణ సభ విశ్వజనీన మానవ హక్కుల ప్రకటనను ఆమోదించినది. దాదాపు 30 ప్రకరణల ద్వారా మానవ జాతికి కావలసిన హక్కులను యుఎన్ఓ ఆమోదించినది. ప్రతి వ్యక్తికి జీవించే హక్కు స్వేచ్ఛ హక్కు, రక్షణ హక్కు ఉన్నాయని, ఏ వ్యక్తి బానిసత్వంలోగాని, దాస్యంలోగాని ఉండరాదని పేర్కొన్నది. బానిసత్వాన్ని నిషేధించింది. ఏ వ్యక్తిని క్రూరహింసగాని, అగౌరవపరచే శిక్షలకు గాని గురిచేయరాదు. ప్రతి వ్యక్తి జాతి, వర్గ, లింగ, భాష, మత, రాజకీయ తేడాలు లేకుండా విశ్వ మానవ హక్కుల ప్రకటనలో పొందుపరచిన హక్కులన్ని కలిగి ఉంటాడు. ఏ వ్యక్తిని సరైన కారణం లేకుండా అరెస్ట్ చేయటానికి, నిర్బంధించటానికి వీలులేదు. ప్రతివ్యక్తి తన దేశ సరిహద్దుల్లో సంచరించడానికి, నివసించడానికి హక్కు కలిగి ఉంటాడు. తనపై వచ్చిన ఆరోపణలు గురించి స్వతంత్రమైన, నిష్పాక్షికమైన విచారణ న్యాయ స్థానాల ద్వారా జరగాలని కోరే హక్కు ప్రతి మనిషికి వుంది.

పైన వివరించనవే కాక, అనేక అంశాలు విశ్వ మానవ హక్కుల ప్రకటనలో ఉన్నాయి. వీటిని అమలు చేయవలసిన బాధ్యత సభ్య దేశాలపై ఉన్నదని యుఎన్ఓ పేర్కొన్నది. కాని ఆచరణలో అనేక దేశాలు, అక్కడి ప్రభుత్వాలు మానవ హక్కులను కాపాడకపోగా, అణచివేతకు గురిచేస్తున్న సంఘటనలు ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్నాయి.

### భారత దేశం – మానవ హక్కులు

రాజ్యాంగ నిర్మాతలు రాజ్యాంగంలో 7 ప్రాథమిక హక్కులను చేర్చారు. ఆస్తి హక్కును తరువాత కాలంలో తొలగించగా, విద్యా హక్కును నూతనంగా చేర్చారు. ఈ హక్కులను కాపాడటానికి సుప్రీంకోర్టు 32వ నిబంధన, హైకోర్టులు 226వ నిబంధన ప్రకారం 5 రకాల రిట్లు జారీ చేయవచ్చు. 1993లో జాతీయ మానవ హక్కుల కమిషన్‌ను, రాష్ట్రాలలో కూడ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్లు ఏర్పాటు చేశారు. రాజ్యాంగం అమలులోకి వచ్చిన 70 ఏళ్ల తరువాత ఇప్పటికి రాజకీయ, ఆర్థిక, సామాజిక హక్కుల అణచివేత జరుగుతూనే ఉన్నది. ముఖ్యంగా దళితులు, గిరిజనలు, మైనార్టీల హక్కులు కాపాడటంలో ఘోరమైన వైఫల్యం ఉన్నది. గిరిజన ప్రాంతాలలో మైనింగ్ కోసం గిరిజన హక్కుల అణిచివేత జరుగుతున్నది. ప్రజా చైతన్యం, ప్రజా ఉద్యమాల ద్వారానే పౌరహక్కులు కాపాడుకోవటానికి అవకాశం ఉన్నది.

### సమకాలీన ప్రపంచం – మానవ హక్కులు

సమకాలీన ప్రపంచంలో అమెరికావంటి అభివృద్ధి చెందిన దేశంలో కూడ నల్లజాతి ప్రజల హక్కులు అణచివేయబడుతున్నాయి. ఇటీవల అనేకమంది నల్ల జాతీయులను పోలీసులు కాల్చిచంపటం, వాటిని వ్యతిరేకిస్తూ ఉద్యమాలు జరుగుతున్నాయి. భారతదేశంలో గత ఆరేళ్లలో అక్రమ కేసులు, అరెస్టులు సాధారణంగా మారాయి. భిన్నాభిప్రాయాలు వెలిబుచ్చేవారిని కాల్చిచంపటం, కేసులు బనాయించటం జరుగుతున్నది. నిరసనలు, ఆందోళనలను ప్రభుత్వాలు సహించటం లేదు. అసమ్మతి స్వరాలు వినిపించకూడదని ప్రభుత్వాలు హుకుం జారీ చేస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా మితవాద ధోరణలు పెరుగుతూ హక్కుల అణచివేత జరుగుతున్నది. హక్కులను కాపాడుకోవడం పౌర సమాజాల చైతన్యంపై ఆధారపడి వున్నది. హక్కులను కాపాడుకునే ఉద్యమాలలో భాగస్వాములవుదాం.

కథల పోటీలో తృతీయ బహుమతి పొందిన కథ

# బతుకమ్మ



పర్కపెల్లి యాదగిరి
సిద్దిపేట జిల్లా

బతుకమ్మ కోరిక అసాధారణమైంది ఏం కాదు. అయినప్పటికినీ తన కోరిక తీరుతుందనే నమ్మకం ఏమాత్రం లేదు. 'అది తీరకుంటనే నా చెత్త మట్టిలో కలిసిపోతే నా బతుకే దండుగ' అనుకుంటూ కాలం గడుపుతోంది. ఆమెకు ఇప్పుడు డెబ్బై ఏళ్ళు దాటాయి.

దగ్గరి బంధువులతో కోరిక విషయమై ఎన్నోసార్లు చెప్పుకుంది, కానీ "అబ్బో..నీ కొడుకులకూ కోడండ్లకు చెప్పితే వింటరా..మా మీదికి లొల్లికే వత్తరూ.. మా ఇంటి ముచ్చట మీకేం పట్టి అంటరు" అన్నారు.

బతుకమ్మ అత్తగారింట్లో అడుగు పెట్టినప్పటి నుండీ ఇప్పటివరకూ పరిస్థితులకు రాజీపడిందే తప్ప, తన కోర్కెలు తీర్చుకునేందుకు ఏనాడూ తాపత్రయ పడ్డది లేదు. ఆమెకు ఏడుకొండలవాడంటే మహా భక్తి. తిరుపతికి వెళ్లి స్వామిని కనులనిండా దర్శనం చేసుకొని తరించాలనీ పట్టుచీర కట్టుకోవాలనీ ఎంతో ఉండేది. ఆ పచ్చని కోరికలు ఎప్పటికప్పుడు ఎదురొచ్చే అవసరాలకు మోడుబారి, కష్టాల గాలిదుమారాలకు నేలకూలి, పేదరికపు చెదలుకు బలయి అవి నామరూపాలు లేకుండా పోయాయి.

బతుకమ్మ పెనిమిటి నారాయణ, తల్లిదండ్రులకు ఒక్కడే కొడుకు, అతడి వెనుక ఇద్దరు చెల్లెళ్ళు ఉన్నారు కానీ, అతడికి వారసత్వంగా వచ్చిన ఆస్తులు శూన్యం. అతడు బట్టల కొట్టులో గుమస్తా, నడుముకు చుట్టూ రాని తువ్వాలు లాంటి జీతం, ఆడబిడ్డలు బడికి వెళ్తే ఇంటెడు చాకిరీ చేస్తూ ఉండేది. ఆమె సహనాన్ని గమనించిన ఇరుగుపొరుగు వారూ బంధువుల నుండి మన్ననలు లభించాయి. ఆడబిడ్డల పెళ్ళిళ్ళూ, కాన్పులూ, రాక పోకలూ, సాంప్రదాయాలూ, ముగ్గురు కొడుకుల పోషణా, వారి చదువులూ, అప్పులూ ఆందోళనలూ, అనారోగ్యాలూ, అత్తా మామల అవసానదశా, వారి చావులూ, అన్నింటినీ ఎదుర్కొంటూ గుట్టుగా సంసారాన్ని నెట్టుకొచ్చింది. నగ్నపాదాలతో ముళ్ళ బాట జీవితాన్ని ఇప్పటి వరకు కొంత పూరిస్తూ వచ్చింది. మిగిలిన ఖాళీని తన కోరిక తీర్చుకొని భర్తీ చేసుకోవాలని అనుకుంటోంది.

బతుకమ్మ కొడుకులు ముగ్గురు, మొదటి వాడు జనగామ లో, రెండవ వాడు కాజీపేటలో, మూడవ వాడు వరంగల్లో ఉంటున్నారు. ఎవరి సంసారాలూ వారివి, ఎవరి కష్టసుఖాలు వారివి, ఎవరి స్వార్థాలు వారివిగా జీవిస్తూ ఉన్నారు. బతుకమ్మ ప్రతి నెలా ఒకరి వద్ద ఉంటూ కాలం గడుపుతోంది.

ఈ రోజు వరకు చిన్న కొడుకు వద్ద వ్యవధి ముగిసిపోతోంది. రేపు ఉదయమే పెద్దకొడుకు వద్దకు వెళ్లవలసిందే.

కలికి గాంధారి వేళా... కీచురాళ్ల రొద నిరాటంకంగా మోగుతోంది.

బతుకమ్మ గోడకు ఒరిగి కూర్చొని " మల్ల ఈడికి ఒచ్చేదాక నేను బతుకాలే.. ఈడనే నా పానంబోవాలే... ఏడుకొండల ఎంకన్నా...జెర నా మొర ఆలకించు తండ్రీ.." అంటూ చేతులు జోడించి గాలిలోకి ఎత్తింది.

ఆమె నిస్సహాయతా ఆందోళనా రాబందై గుండెను చీల్చేస్తూ ఉంటే కనుగుడ్లు తల్లడిల్లి ద్రవించాయి. కళ్ళ కొలుకుల మత్తళ్ళు దాటి, ముఖం మీద జీవితం తోడిన కాలువల్లోంచి అశ్రుధారలు పరుగులు తీసి కుడిచేయి మట్టమీద రాలాయి. ఆమె దుఃఖాన్ని తాగేసిన చీకటి మత్తులో బందీ అయిన వీధికుక్కలు రోదిస్తూ ఉన్నాయి. మది చెదిరిన వేపచెట్టు ఆకుల్ని రాల్చుకుంది. ఆ విషాదాన్ని చూస్తూ ఉన్న తూర్పు రొమ్ము బాదుకుంటూ గొళ్ళునా తెల్లవారింది.

బతుకమ్మ చిన్నకొడుకు పండ్లు తోముకుంటూ ఉన్నాడు.

"లచ్చినారీ " జీరగొంతుతో పిలిచింది బతుకమ్మ.

"..............."

" ఓరి లచ్చినారీ.." గొంతు పెంచింది.

" ................"

" అరేయ్ లచ్చినారీగా.." మరింత పెంచింది గొంతు.

అతడు ''త్తు పుక్'' మంటూ ఉమ్మాడు.'' ఏందే.. నీయమ్మా..పొద్దుగాలనే ఏమో ఎత్తిపోయినట్టు లేసి కూసున్నవ్.. ఒకటే పిల్సుడు పిలుత్తానవ్" అంటూ విసుక్కున్నాడు.

"అయ్యా.. నా జీవి యాడబోయినా ఈడీకే ఏసుకచ్చి మీ నాయిన దాపుకే పెట్టాలె బిడ్డా.." అంది బతుకమ్మ.

"నీయవ్వా.. నీ సావు పాడుగానూ.. జనగామ నుంచి కాజీపేట నుంచి పీనుగ ఏసుకచ్చుడంటే ఉత్తగనే అయితాదే..ఇది కిరాయి కొంపాయే.. ఈడనేమో మీ ముసల్దాని పానం ఇంట్ల పోకుంట సూసుకో.. లేకుంటే ఇల్లు కాలిజేయి అనవట్టే.. నాదేమో ఎల్లీ ఎల్లని సంసారమాయే..ఇంత తక్కువల ఇల్లు మల్ల యాడా దొరుకది..నీ పానం ఈడ పోవొద్దని దేవునికి నిత్తే మొక్కుతానవ్వా.. ఏ అన్నగాడు పైస ఇచ్చేట ట్టు లేదు..వాళ్ళది కూడ నా లెక్కనే ఉండే...నా మెడకే పడుద్దని దమదమ కావట్టే.. సచ్చినంక సెత్త యాడబోతే ఏందే అవ్వా..ఏమో తగని కోరిక కోర వడితివీ.." అంటూ నుదురు కొట్టుకున్నాడు.

(తరువాయి వచ్చే సంచికలో)

# ముఖ్యమైన ప్రాతినిధ్యాలు



**పి.బాబురెడ్డి**
రాష్ట్ర ప్రధానకార్యదర్శి
యుటియఫ్

**కోవిడ్ సోకిన ఉపాధ్యాయులకు ప్రత్యేక సెలవు మంజూరు చేయాలి**

కోవిడ్-19 వ్యాధి సోకిన ఉపాధ్యాయులు 14 రోజులు క్వారంటైన్‌లోను మరో 14 రోజులు హోంఐసోలేషన్‌లోను వుండ వలసి వున్నందున సదరు ఉపాధ్యాయులకు నెలరోజులు ప్రత్యేక సెలవు మంజూరు చేయాలని పాఠశాల విద్యా కమీషనర్‌కు ప్రాతినిధ్యం చేయడమైనది.

**ఎంఎల్‌సి ఓటరు నమోదు గడువు పెంచాలి**

ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు చివరి తేదీగా నవంబర్ 6గా నిర్ణయించడం జరిగింది. కరోనా నేపథ్యంలో రాష్ట్రంలోని పాఠశాలలు నవంబర్ 2 నుండి ప్రారంభం అవుతున్నాయి. ఉపాధ్యాయులు ఓటరుగా నమోదు కావడానికి సర్వీస్ సర్టిఫికెట్ జతపరచవలసి వున్నందున సమయం సరిపోదు కాబట్టి ఓటరు నమోదు గడువు నెల రోజులు పొడిగించాలని కేంద్ర ఎన్నికల కమీషన్‌కి ప్రాతినిధ్యం చేయడమైనది.

**మున్సిపల్ పాఠశాలల్లో స్కూల్ అసిస్టెంట్ (లాంగ్వేజ్) ప్రమోషన్లలో అర్హతగల సెకండరీగ్రేడ్ ఉపాధ్యాయులకు అవకాశం ఇవ్వాలి**

పాఠశాల విద్యాశాఖనందు అప్‌గ్రేడెడ్ పోస్టులతో అర్హతగల సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు పదోన్నతి కల్పించినందున మరియు సింగిల్ సిట్టింగ్ డిగ్రీ, సింగిల్ సిట్టింగ్ అడిషనల్ సబ్జెక్టు మరియు మూడవ మెథడాలాజికి అర్హతగల వారికి కూడ పదోన్నతులు కల్పించినందున సదరు ఉత్తర్వులను మున్సిపల్ పాఠశాలలో పని చేస్తున్న సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు వర్తింపజేసి ప్రమోషన్లు కల్పించాలని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమీషనర్‌కి ప్రాతినిధ్యం చేయడమైనది.

**మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 పద్దు ద్వారా జీతాలు చెల్లించాలి**

రాష్ట్రంలోని 164 మోడల్ స్కూల్స్‌లో పనిచేయుచున్న 3000 మంది ఉపాధ్యాయులను ప్రభుత్వ ఉపాధ్యాయులవలె 010 హెడ్ ద్వారా జీతాలు చెల్లించాలని పాఠశాల విద్య ముఖ్యకార్యదర్శికి ప్రాతినిధ్యం చేయడమైనది.

**ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ ఉద్యోగుల, ఉపాధ్యాయుల జీతాల చెల్లింపులో ఇబ్బందులు తొలగించాలి**

రెగ్యులర్ ఉద్యోగులు, ఉపాధ్యాయుల వేతనాలు కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలతో కలిపి సాఫ్ట్‌వేర్ రూపొందించి నందున సిఎఫ్ఎంఎస్‌లో జీతాల బిల్లులు అప్‌లోడ్ చేయడంలో సమస్యలు ఎదురౌతున్నందున, రెండింటిని వేరుచేసి జీతాలు చేయుటకు అవకాశం కల్పించాలని ప్రాతినిధ్యం చేయడమైనది.

**ఎమ్మెల్సీ ఓటరు నమోదులో ఇబ్బందులు తొలగించాలి**

తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల శాసనమండలి ఉపాధ్యాయ నియోజకవర్గ ఓటరు నమోదులో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ మరియు రాష్ట్ర ఎన్నికల అధికారికి, జిల్లా ఎన్నికల అధికారికి ప్రాతి నిధ్యం చేయడమైనది.

**మోడల్ స్కూల్ వ్యవస్థను కాపాడాలి**

మోడల్ స్కూల్స్‌ను ఏపిఆర్ఈఇ సొసైటీ క్రింద కలిపేలా తయారు చేసిన ప్రతిపాదనల వలన ఆ పాఠశాలలు కనుమరుగయ్యే ప్రమాదం ఉన్నందున, మోడల్ స్కూల్ వ్యవస్థను కాపాడాలని విద్యా శాఖమంత్రికి ప్రాతినిధ్యం చేయడమైనది.

**ఉపాధ్యాయుల బదిలీలలోని సమస్యలు పరిష్కరించాలి**

బదిలీలలో సర్వీస్ పాయింట్లు 1కి మార్చాలని, సర్దుబాటు సమయంలో రెండు సంవత్సరములలోపు రిటరయ్యే వారికి మినహాయింపు ఇవ్వాలని, కౌన్సిలింగ్ డెమోను ఏర్పాటు చేయాలని, అప్‌గ్రేడెడ్ పాఠశాలలోని ఉపాధ్యాయుల సర్వీస్ లెక్కింపులో స్పష్టత ఇవ్వాలని, సర్వీస్‌తో నిమిత్తం లేకుండా బదిలీకి అవకాశం కల్పించాలని, విలీన పాఠశాలల ఉపాధ్యాయులకు గత పాఠశాల నుండి పాయింట్లు లెక్కించాలని కోరుతూ పాఠశాల విద్యాశాఖ కమీషనర్‌కు ప్రాతినిధ్యం చేయడమైనది.

**పోస్టుల సర్దుబాటులో విద్యార్థుల రోలు లెక్కించుట గురించి**

పాఠశాలలో విద్యార్థుల నమోదు పెరుగుతున్నందున పాఠశాలలు ప్రారంభం ఆయన తదుపరి రోలు పరిగణనలోకి తీసుకొని ఉపా ధ్యాయుల పోస్టులు సర్దుబాటు చేయాలని పాఠశాల విద్య కమీషనర్‌కి ప్రాతినిధ్యం చేయడమైనది.

**బదిలీల అనంతరం పదోన్నతులు చేపట్టాలి**

బదిలీలకు ముందు ప్రమోషన్లు ఇవ్వడం వలన ఖాళీలు తెలియక, ఇబ్బంది పడుతున్నారు, నష్టపోతున్నారు. కృష్ణా, ప్రకాశం, చిత్తూరు జిల్లాలలో సీనియార్టీ లిస్టులు సక్రమంగా లేక అక్రమ ప్రమోషన్లు ఇస్తున్నారు. కావున ప్రమోషన్స్ అన్ని రద్దుచేసి బదిలీల అనంతరం ప్రమోషన్లు ఇవ్వాలని పాఠశాల విద్య కమీషనర్‌కి ప్రాతినిధ్యం చేయడమైనది.

**గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయుల బదిలీలు చేపట్టాలి**

విద్యాశాఖలో మాదిరిగానే ఉపాధ్యాయుల బదిలీలకు ఆదేశాలు ఇవ్వాలని, బదిలీల అనంతరం ప్రమోషన్లు ఇవ్వాలని గిరిజన సంక్షేమ శాఖ కమీషనర్‌కు ప్రాతినిధ్యం చేయడైనది.

**ఐటిడిఏ ప్రాథమిక పాఠశాల**

ఐటిడిఏ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 3,4,5 తరగతుల విద్యార్థులకు ఆశ్రమ ఉన్నత పాఠశాలలో చేరాలని అధికారుల ఒత్తిడి తెస్తున్నారని, స్వంత ఇంటిని వదిలి చిన్న వయస్సులో హాస్టల్స్‌లో ఉండటం కష్టంగా వుంటుంది కావున వారిని ప్రస్తుతమున్న ప్రాథమిక పాఠశాలల్లోనే కొనసాగించాలని గిరిజన సంక్షేమ శాఖ కమీషనర్‌కి ప్రాతినిధ్యం చేయడమైనది.

**తిరుచానూర్ పాఠశాలలో అక్రమంగా తొలగించిన పోస్టులను నిలుపుదల చేయాలి**

చైల్డ్-ఇన్-ఫో ప్రకారం విద్యార్థులు ఉన్నప్పటికి జిల్లా విద్యా శాఖాధికారులు 3 పోస్టులను తొలగించడం అన్యాయం కావున చైల్డ్-ఇన్-ఫో ప్రకారం పోస్టులను కొనసాగించాలని పాఠశాల విద్య కమీషనర్‌కి ప్రాతినిధ్యం చేయడమైనది. ◆

# శాసనమండలిలో పిడిఎఫ్ ప్రస్తావనలు - ప్రాతినిధ్యాలు

నవంబర్ 30 నుండి డిసెంబర్ 4 వరకు జరిగిన శాసనమండలి సమావేశాలలో పిడిఎఫ్ సభ్యులు వి.బాలసుబ్రహ్మణ్యం, కె.లక్ష్మణ రావు, వై.శ్రీనివాసులురెడ్డి, ఐ.వెంకటేశ్వరరావు, రాము సూర్యారావు లు ఉద్యోగులు, ఉపాధ్యాయులు, నిరుద్యోగులు, ఖాళీల భర్తీ మొ॥ అనేక అంశాలపై మాట్లాడమేకాక, ప్రాతినిధ్యాలు చేశాము. వాటిలో ముఖ్యమైనవి.

1. ఉద్యోగులు, ఉపాధ్యాయ సంక్షేమంపై జరిగిన చర్చలో 11వ వేతన సంఘం సిఫార్సులు అమలు, డిఏలు, సిపిఎస్ రద్దు, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు నిర్దిష్టంగా ప్రస్తావించాము.
2. ఉపాధ్యాయ బదిలీలలో సమస్యలు వెబ్ కౌన్సిలింగ్ స్థానంలో మాన్యువల్ కౌన్సిలింగ్, ఖాళీలు బ్లాక్ చేయడం ప్రభుత్వం దృష్టికి తెచ్చాము.
3. డిగ్రీ, జూనియర్, పాలిటెక్నిక్ కళాశాలలో అధ్యాపకులకు బదిలీలు చేపట్టాలని, జూనియర్ కళాశాలల్లో అధ్యాపకులకు ప్రిన్సిపాల్స్‌గా ప్రమోషన్లు ఇవ్వాలని, గెస్ట్ ఫ్యాకల్టీ రెన్యువల్ చేయాలని ప్రాతి నిధ్యం చేశాము.
4. ఎయిడెడ్ డిగ్రీ కళాశాలలో అన్‌ఎయిడెడ్ / పార్ట్‌టైమ్ అధ్యాపకులకు మినిమమ్ టైమ్ స్కేల్ ఇవ్వాలని, విజయనగరం మహారాజ కళాశాలలు ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని, యూనివర్శిటీ కాంట్రాక్ట్ అధ్యాపకులకు జిఓ నం.211 అమలు చేయాలని కోరాము.
5. ఏపిపిఎస్‌సి వార్షిక క్యాలెండర్ ప్రకటించాలని, ఖాళీలన్నీ భర్తీ చేయాలని, వయోపరిమితి 47ఏళ్ళకు పెంచాలని కోరాము. టెట్, డిఎస్‌సి నోటిఫికేషన్లు విడుదల చేయాలని స్పెషల్ మెన్షన్ ద్వారా ప్రస్తావించాము.
6. మున్సిపల్ ఉపాధ్యాయులకు పిఎఫ్ ప్రారంభించాలని, ఎస్‌జిటి పోస్టులను అప్‌గ్రేడ్ చేయాలని, మున్సిపల్ ఉపాధ్యాయులకు బదిలీలు, అంతర్‌జిల్లా బదిలీలు చేపట్టాలని కోరారుము.
7. ఎయిడెడ్ ఉపాధ్యాయులకు, అధ్యాపకులకు హెల్త్‌కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశాము.
8. మోడల్ స్కూల్స్‌ను ఏపిఆర్ఎస్‌లో పాక్షిక విలీనం చేయెద్దని, మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయులకు హెల్త్‌కార్డులు, కారుణ్య నియామకాలు, సిపిఎస్, 010 జీతాలు ఇవ్వాలని విద్యాశాఖ కార్యదర్శిని, ఆర్థిక శాఖ కార్యదర్శి ఎస్.ఎస్.రావత్‌ని కోరాము.
9. ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ స్కూల్స్, కాలేజీస్ కాంట్రాక్ట్ అధ్యాపకులకు 12 నెలల జీతం ఇవ్వాలని (10 రోజుల తేడాతో), గెస్ట్ ఫ్యాకల్టీ రెన్యువల్ చేయాలని, డెయిలీవేజెస్ వారిని నియమించాలని కోరాము. 12 నెలల జీతం ఫైల్‌ను వెంటనే ఆమోదించి ఆర్థిక శాఖ కార్యదర్శి సంతకం చేశారు.
10. సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్‌లో ఉపాధ్యాయ బదిలీలలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని, పార్ట్‌టైం ఉపాధ్యాయులను టెట్ మొ॥ వాటి నుండి మినహాయించి నియమించాలని ప్రాతినిధ్యం చేశాము.



కె.ఎస్.లక్ష్మణరావు
శాసనమండలి సభ్యులు

11. కస్తూరిబా బాలిక విద్యాలయాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉపాధ్యాయులకు జిఓ నం.24 ప్రకారం ఎంటిఎస్ అమలు చేయాలని, ఇంటర్ బోధిస్తున్న పిజిటిలకు వేతనం 12వేల నుండి పెంచాలని కోరారు.
12. సమగ్ర శిక్షలో పనిచేస్తున్న అనేక రకాల కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఎస్‌పిడికి ప్రాతినిధ్యం చేశాము.
13. 2008 డిఎస్‌సిలో నష్టపోయిన అభ్యర్థులు 2193మంది చేస్తున్న ఆందోళనకు మద్దతు తెలపటమేకాక, ఆ ఫైల్ ఆమోదం పొందే విధంగా ఆర్థిక శాఖ కార్యదర్శి ఎస్.ఎస్.రావత్, సజ్జల రామ కృష్ణారెడ్డి మొ॥ వారికి ప్రాతినిధ్యం చేశాము.
14. 1998 డిఎస్‌సికి సంబంధించిన అంశాలను వివిధ స్థాయిలలో అధికారులతో చర్చించాము. 1998 అభ్యర్థుల ఫైల్ గురించి మాట్లాడాము.

పై వాటితోపాటు శాసనమండలిలో చర్చ జరిగిన పంట నష్టం పరిహారం, ఇరిగేషన్, కరోనా సంక్షోభం, మాన్యువల్ చట్టాల ద్వారా పన్నుల పెంపుదల, శాంతి భద్రతలు మొ॥ అంశాలపై మాట్లాడి అనేక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తేవటమేకాక, బిల్లులు ఆమోదం పొందే సందర్భంలో అనేక సూచనలు చేశాము. ముఖ్యంగా మున్సిపల్ బిల్లు ద్వారా ప్రజలపై పన్నుల భారంపడే అంశంపై, బిల్లును వ్యతిరేకించటమేకాక, బిల్లుగా వ్యతిరేకంగా ఓటింగ్‌లో పాల్గొన్నాము. 5 రోజుల సమావేశాలలో పిడిఎఫ్ సభ్యులు నిర్మాణాత్మక ప్రతిపక్షంగా వ్యవహరించాము.

## ఐక్యఉపాధ్యాయ పత్రిక చందా రేట్లు

| | | |
|---|---|---|
| విడి పత్రిక | రూ. | 15.00 |
| సంవత్సరం చందా | రూ. | 150.00 |
| అర్ధ దశాబ్ది చందా (5 సం॥లు) | రూ. | 650.00 |
| దశాబ్ది చందా (10 సం॥లు) | రూ. | 1250.00 |

## ఐక్యఉపాధ్యాయలో ప్రకటన రేట్లు

| | | |
|---|---|---|
| 4వ కవర్ పేజీ (కలర్) | రూ. | 30,000.00 |
| 2,3 కవర్ పేజీ (కలర్) | రూ. | 20,000.00 |
| లోపలి పేజీ (బ్లాక్ & వైట్) | రూ. | 10,000.00 |
| ॥ ఆప్షనల్ | రూ | 11,000.00 |

# ప్రశ్నోత్తరాలు



నిర్వహణ : టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వరరావు
ఐక్యఉపాధ్యాయ ప్రధాన సంపాదకులు
Mail ID : **ikyopadhyaya1975@gmail.com**

ప్రశ్న : ఒక ఉపాధ్యాయుడు ఎస్‌జిటిగా పనిచేస్తూ తదుపరి డిఎస్‌సిలో స్కూల్ అసిస్టెంట్‌గా డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ పొందియున్నారు. పే ప్రొటెక్షన్ పొందియున్నారు. వారి ఎస్‌జిటి కేడర్ నందలి ఇంక్రిమెంట్ నెల కొనసాగుతుందా?

**– సిహెచ్. కరుణకుమార్, తూర్పుగోదావరి**

జవాబు : **మూలవేతనానికి మాత్రమే రక్షణ ఉంటుంది. ఇంక్రిమెంట్ కొత్త పోస్టులో చేరిన సంవత్సరం తదుపరి మాత్రమే వస్తుంది. పాత పోస్టులోని ఇంక్రిమెంట్ తేదీ కొనసాగదు.**

ప్రశ్న : నేను 01.11.2002న స్కూల్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొంది 01.11.2014 నుండి 12 సం॥ స్కూల్ పొందియున్నాను. నేను ఇ.ఓ. టెస్ట్ పాస్ అయివున్నాను. జిఓ టెస్ట్ పాస్ కాలేదని ఎస్‌పిపి-1బి ఇంక్రిమెంట్‌కు అర్హత లేదని ప్రధానోపాధ్యాయులు అంటున్నారు. వివరించగలరు.

**– పి.సత్యనారాయణ, పామర్రు, తూ॥గో॥**

జవాబు : **ప్రధానోపాధ్యాయుల అభ్యంతరం సరైనదే. స్కూల్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొందిన ఉపాధ్యాయులు 12 సం॥ల స్కేలు పొందాలంటే ఇఓ, జిఓ టెస్టులు పాస్ కావాలి.**

ప్రశ్న : 01.07.2013న విధులలో చేరిన ఉద్యోగికి పిఆర్‌సి 2015 ప్రకారం వేతన సవరణ చేయవచ్చా?

**– రాఘవ, గుంతకల్లు, అనంతపురం**

జవాబు : **2015 వేతన స్కేళ్ళు 01.07.2013 నుండి అమలులోకి వచ్చినందున 01.07.2013న నియామకమైన ఉద్యోగికి ఆ తేదీనుండే 2015 స్కేళ్ళు వర్తిస్తాయి.**

ప్రశ్న : ఇటీవల ప్రభుత్వం ఎయిడెడ్ పాఠశాలలను ప్రభుత్వం టేకెన్ ఓవర్ చేసే అవకాశం వున్నదని ప్రచారం జరుగుతున్నందున సిబ్బంది పేప్రొటెక్షన్, సర్వీస్ సీనియార్టీ ఏ విధంగా వుంటాయో తెలియజేయగలరు.

**– ఎస్.భరత్‌కుమార్, విజయవాడ**

జవాబు : **ప్రస్తుతం అమలులో ఉన్న ఉత్తర్వుల ప్రకారం ప్రభుత్వమే టేకెన్‌ఓవర్ చేసిన సందర్భంలో సిబ్బంది పేప్రొటెక్షన్‌కి రక్షణ వుంటుంది, సర్వీస్ మొత్తం పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుంది.**

ప్రశ్న : నేను ఎల్‌ఎఫ్‌ఎల్ ప్రధానోపాధ్యాయునిగా పనిచేయుచున్నాను. నేను జిఓ ఎస్‌ఓ పార్ట్-1 ఉత్తీర్ణత పొంది వున్నాను. నేను 12 సం॥ల స్కేలుకు అర్హుడనేనా?

**– మోజెస్, మంగళగిరి, గుంటూరు**

జవాబు : **ఎల్‌ఎఫ్‌ఎల్ ప్రధానోపాధ్యాయునికి 12 సం॥ల స్కేలు అంటే ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుని స్కేలు. సదరు స్కేలు పొందాలంటే డిగ్రీ బిఇడితోపాటు ఇఓ, జిఓ టెస్టులు పాస్ కావాలి.**

ప్రశ్న : నవంబర్ 2020 ఐక్యఉపాధ్యాయలో ఉద్యోగ విరమణ నాలుగు నెలల ముందు పిఎఫ్ మినహాయింపు నిలుపుదల చేయాలని పేర్కొన్నారు. ఉద్యోగ విరమణ చేసే నెలతో కలపాలా లేక కలపకుండానా అనేది వివరించగలరు.

**– టి.ఏసుదాసు, నెల్లూరు**

జవాబు : **ఉద్యోగ విరమణ 4 నెలల ముందు అంటే ఉద్యోగ విరమణ చేసే నెలకూడా కలుపుకొని లెక్కించాలి. ఉదాహరణకు జులై 31న ఉద్యోగ విరమణ చేసే ఉద్యోగి ఏప్రిల్ మాసమునుండి పిఎఫ్ మినహాయింపు నిలుపుదల చేయాలి.**

ప్రశ్న : నేను రెండు సంవత్సరాలు నేరుగా ఎంఏ ఇంగ్లీష్ పాస్ అయివున్నాను. మూడవ మెథడాలాజిగా ఇంగ్లీష్ ఉంది. నేను స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్‌కు అర్హుడేనేనా?

**– డి.పద్మావతి, ఒంగోలు**

జవాబు : **అర్హులే.**

ప్రశ్న : నా భార్య రెండు సంవత్సరాలు స్పెషల్ టీచర్‌గా రూ. 398/- వేతనంపై పనిచేశారు. ఆమె 23.10.2013న మరణించారు. ఆమెను నోషనల్ ఇంక్రిమెంట్లు వస్తాయా?

**– గోపాలకృష్ణ, విజయవాడ**

జవాబు : **వస్తాయి. జిఓ 28 విద్య; తేదీ. 01.03.2019 విడుదలకు ముందు ఉద్యోగ విరమణ చేసిన వారికి కూడా నోషనల్ ఇంక్రిమెంట్లు కలిపి పెన్షనరీ బెనిఫిట్స్ ఎజి కార్యాలయం వారు అనుమతించడం జరిగింది.**

ప్రశ్న : వేసవి సెలవుల అనంతరం పాఠశాల పునఃప్రారంభం రోజున పాఠశాలకు హాజరుకాకపోతే ఏ రకమైన సెలవు పెట్టుకోవచ్చు.

**– ఎస్.భూషయ్య, తూములూరు**

జవాబు : **ఆంధ్రప్రదేశ్ సెలవు నిబంధనలలోని రూల్ నం.12 మరియు పాఠశాల విద్యా కమీషనర్ ఉత్తర్వులు ఎల్.డిస్. నం.1933/జి3/83; తేదీ.30.03.1984 ప్రకారం సంపాదక సెలవు, అర్ధజీతపు సెలవు, కమ్యుటెడ్ సెలవు మరియు జీతనష్టపు సెలవులలో ఏదైనా పెట్టుకోవచ్చు.**

## పాఠకుల అభిప్రాయం

నవంబర్ **"ఐక్యఉపాధ్యాయ"** పేపర్ క్వాలిటీ చాలా బాగుంది. – గ్రంధి శివప్రసాద్

ఉద్యమవార్తలు

# నిరసన కార్యక్రమాలు

**పశ్చిమగోదావరి**

### ఉద్యోగుల, ఉపాధ్యాయుల జీతభత్యాలు వెంటనే చెల్లించాలి

**భీమవరం:** ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల పట్ల రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న నిర్లక్ష్య ధోరణికి వ్యతిరేకంగా నవంబర్ 11న భీమవరం యుటియఫ్ కార్యాలయం నుండి ప్రకాశం సెంటర్ వరకు నిరసన ప్రదర్శన చేశారు.

జిల్లా ప్రధానకార్యదర్శి బి.గోపీమూర్తి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు కూడా ప్రజల్లో ఒక భాగమని వారికి చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సిహెచ్.పట్టాభిరామయ్య, పి.విజయరామ రాజు, జిల్లా కార్యదర్శులు సిహెచ్.కుమార్‌బాబ్జీ, మండల నాయకులు జి.అబ్రహం, రామకృష్ణ ప్రసాద్, కె.త్రిమూర్తులు జ్ఞానమూర్తి, జెవివి నాయకులు సిహెచ్.ప్రసాద్, మల్లుల శ్రీనివాసు కార్యకర్తలు ఆర్.రామమూర్తి, పిల్లి శ్రీనివాసు, జి.మణిక్యాలరావు, కె.చంద్రశేఖర్, నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, అమీర్, ఎం.జ్యోతి బాబు, ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

**కడప**

### ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించండి

కలెక్టర్ కార్యాలయం ఎదురుగా జరిగిన నిరసన సందర్భంగా యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజ మాట్లాడుతూ ఇప్పటికైనా ముఖ్యమంత్రి న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు.

ప్రజా సంక్షేమం అంటూ ఓ వైపు వేల కోట్లు ఖర్చు పెడుతూ మరోవైపు ప్రజల్లో భాగంగా ఉండి ప్రభుత్వ పథకాలను ప్రజల చెంతకు చేర్చే ఉద్యోగ ఉపాధ్యాయులకు న్యాయంగా ఇవ్వాల్సిన విషయంలో మాత్రం ఆర్థిక కారణాలు సాకుగా చెప్పి గాలికి వదిలి వేయడం తగదని చెప్పారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి డిఏలు రద్దు చేస్తూ ఇచ్చిన ఉత్తర్వులు ఉపసంహరించుకోవాలని, పెండింగ్‌లో ఉన్న 50% జీతాలు (మార్చి, ఏప్రిల్) వెంటనే చెల్లించాలని, పిఆర్‌సి అమలు చేయాలని, ఆర్థిక శాఖ వద్ద పెండింగ్‌లో ఉన్న బిల్లుల చెల్లింపు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు మహేష్‌బాబు, రామాంజ నేయులు, దావుద్దీన్, సిపిఎస్ కన్వీనరు రమణ, మండల నాయకులు నాగేశ్వరరావు, జావీద్, నాగిరెడ్డి, చెన్నయ్య, రఫీ, శివశంకర్, సుజిత్, చెన్నా కేశవులు తదితరులు పాల్గొన్నారు.

**కర్నూలు**

### ఉపాధ్యాయుల సమస్యలపై కలెక్టరేట్ వద్ద నిరసన

రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నవంబర్ 11న కలెక్టరేట్ ఎదురుగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.సురేష్‌కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి జె.సుధాకర్, జయరాజు, రవికుమార్, హేమంత్ కుమార్, ఇబ్రహీం, కాంతారావు, వీరారెడ్డి, తిమ్మన్న, హనుమంతు మారెప్ప, చిన్న మద్దిలేటి, మోహన్, రాజకుమార్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

### ఆర్థిక బకాయిలు చెల్లించాలి

**ఎమ్మిగనూరు :** ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల జీతభత్యాల వెంటనే చెల్లించాలని యుటిఎఫ్ రాష్ట్రసహాధ్యక్షులు యన్.నాగమణి, జిల్లా అధ్యక్షుడు జె.యల్లప్ప డిమాండ్ చేశారు. స్థానిక ప్రాంతీయ కార్యాలయం నుండి ఎంఆర్ఓ ఆఫీస్ దగ్గరకు ఉపాధ్యాయులచే నిరసన ప్రదర్శన నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు,ఉపాధ్యాయులు పెన్షనర్లు కూడ ప్రజల్లో ఒక భాగమని. వారికి చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఉద్యోగికి రావాల్సిన డిఏలు, పిఆర్సీని సకాలంలో చెల్లిస్తామని సిపిఎస్ రద్దు చేస్తామని స్వయంగా ముఖ్యమంత్రి హామి ఇచ్చారు. కానీ ఇప్పుడం కేంద్రం పేరు చెప్పి డిఏలను నిలుపుదల చేయడం, పిఆర్సీ, సిపిఎస్ గురించి ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం ఇచ్చిన హామీని అమలు చేయకపోవడమేనని అన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం ఉద్యోగుల రావాల్సిన రాయితీలను చెల్లించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు రాఘవేంద్ర, నాగరాజు, రామాంజినేయులు, పెద్దిరెడ్డి, లక్ష్మన్న, కౌలన్న, దేవపాల్, నరసింహులు, పాల్, రవికుమార్, రాజు, గురుస్వామి, ప్రసాద్, యు.రాజు, జ్ఞానప్రకాష్, హనుమంతు, హనీఫ్ మరియు వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ ఉద్యోగుల పట్ల కక్ష్య సాధింపు చర్య తగదు

**ఎమ్మిగనూరు :** ప్రభుత్వ ఉద్యోగుల పట్ల కక్ష్య సాధింపు చర్య తగదని రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు ఇవ్వాల్సిన డిఏలను రద్దు చేస్తూ జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేయాలని యుటియఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి ముగతి, నందవరం ఉన్నత పాఠశాలలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు జె.యల్లప్ప మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో నాయకులు జ్ఞాన ప్రకాష్, హనుమంతు, దిలీప్ కుమార్, శ్రీనివాసులు, భీమాచార్యులు, లచ్చప్ప, సూర్య నారాయణ శెట్టి, రాజేంద్రకుమార్, మునిస్వామి, కె.యల్లప్ప, శాంతకుమారి, విజయలక్ష్మి, లక్ష్మీకల, నసీమ, రాజేశ్వరి, ఉపాధ్యాయులు రామలింగప్ప, సత్యన్న, కృష్ణారెడ్డి, ప్రవీణ్ కుమార్, జయన్న, నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

**ఆదోని :** డిఏల రద్దు నిర్ణయం ఉపసంహరించుకోవాలని, పెండింగ్‌లో వున్న మార్చి, ఏప్రిల్ జీతాల బకాయిలు చెల్లించాలని, 11వ పిఆర్‌సి అమలు చేయాలని, ఆర్థిక శాఖ వద్దనున్న పెండింగ్ బిల్లుల చెల్లింపు కోసం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆదోని ఎంఆర్‌సి నుండి బైక్ ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమంలో హనుమంతు, కృష్ణమూర్తి, సునీల్‌రాజ్, గాదిలింగా, పాపయ్య, మల్లయ్య, శేకన్న, రుద్రముని, రంగన్న, పెద్దయ్య, శ్రీనివాసులు, సుధాకర్, ఆకాష్ నాథ్, శ్రీకాంత్, కృష్ణుడు, నారాయణ, జనార్ధన్, ఆదోని టౌన్ ఉర్దూ టీచర్స్ గంగాధర్, లింగన్న తదితరులు పాల్గొన్నారు.

### పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి

**బనగానపల్లె రూరల్ :** పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే విడుదల చేయాలని యుటియఫ్ నాయకులు కోరారు. యుటియఫ్ ఆధ్వర్యంలో ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో మహాత్మాగాంధీ విగ్రహం వద్ద నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. జిల్లా కార్యదర్శి సత్యప్రకాష్ మాట్లాడుతూ మార్చి, ఏప్రిల్‌కు సంబంధించి వేతనాలు మంజూరు, పిఆర్‌సి వెంటనే అమలు చేయాలన్నారు. మూడు డిఏల రద్దు నిర్ణయం ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ మండల అధ్యక్షుడు ప్రతాప్, ప్రధానకార్యదర్శి వెంకటేశ్వర్లు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు దస్తగిరి, సభ్యులు సివి కృష్ణయ్య, మద్దిలేటి, సురేష్, విజయ కుమార్, కె.మల్లికార్జున, బద్దూనాయక్, వీరకుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

**కోవెలకుంట్ల :** ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని యుటియఫ్ ఆధ్వర్యంలో కోవెలకుంట్లలో నిరసన కార్యక్రమం చేపట్టారు. జిల్లా కార్యదర్శి బాబా ఫకృద్దీన్ మాట్లాడుతూ కరువు భత్యం నిలుపుదల ఉత్తర్వులు ఉపసంహరించుకోవాలని, 11వ పిఆర్‌సిని వెంటనే అమలు చేయాలన్నారు. నాయకులు వెంకటయ్య, నబీరసూల్, నరసింహుడు, ఖలీల్, ఉసేన్ సాహెబ్, మాధవ, విజయ్ పాల్గొన్నారు.

## నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవం

**రాజాం:** యుటియఫ్ రాజాం మండలశాఖ మహాసభలు నవంబర్ 2న రాజాంనందు జరిగింది. ఈ మహాసభలో ముఖ్య అతిథిగా యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ పాల్గొని మాట్లాడుతూ ఎన్ఇపిపై లోపాలను సవరించి సమగ్రంగా చర్చించిన తరువాత అమలు చేయాలని యుటియఫ్ డిమాండ్ చేస్తుందని తెలియజేశారు. జిల్లా ప్రధానకార్యదర్శి రెడ్డి మోహనరావు మాట్లాడుతూ సిపిఎస్ రద్దును వెంటనే అమలు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, పిఆర్‌సి రిపోర్టును బహిర్గతం చేయాలని, 11వ పిఆర్‌సి అమలు చేయాలని, మూడు డిఏలను వెంటనే విడుదల చేయాలని కోరారు. అనంతరం రాజాం కమిటీని ఎన్నుకున్నారు.

# జిల్లాల ప్రాతినిధ్యాలు

**గుంటూరు**

### లాం పాఠశాల విద్యార్థుల మళ్ళింపుకు కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలి

మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల లాం, తాడికొండ మండలంలో ఉన్న విద్యార్థులలో 14మంది విద్యార్థులను తాతిరెడ్డి పాలెం, ఫణిధరం ప్రాథమిక పాఠశాలలకు బదిలీ చేసిన బాధ్యులను గుర్తించి చర్యలు తీసుకోవాలని యుటియఫ్ జిల్లా శాఖ తరపున అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.ప్రేమ్‌కుమార్, కె.నాగమల్లేశ్వర రావు ప్రాతినిధ్యం చేశారు.

ఈ విషయాన్ని పాఠశాల హెచ్ఎం మరియు సిబ్బంది ఆర్‌జెడి డిఇఓల దృష్టికి తీసుకెళ్ళగా డిఇఓ గుంటూరు డివైఇఓ గా ఉన్న ఏడి-2ని ఎంక్వైరీకి వేశారని, ఏడి-2 ఎంక్వైరీ చేసినా ఇందులో దోషులు ఎవరు అనేది స్పష్టంగా తేల్చకుండా పైపైన రిపోర్టు తయారు చేసి ఇచ్చారని దీనిని డిఇఓ తిరస్కరించి మళ్ళీ విచారణ చేయమని ఆదేశించారని అయితే ఈలోపు సమస్యను ప్రక్కదారి పట్టించే ప్రయత్నం జరుగుతున్నాయని ఈ విషయంలో సూత్రధారులు, పాత్ర ధారులను గుర్తించి వారిమీద చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో అనేక చోట్ల ఈ రకంగా జరగడానికి అవకాశమిచ్చినట్లు అవుతుంది. వెంటనే దోషులు ఎవరో గుర్తించి చర్యలు తీసుకోకపోతే యుటియఫ్ గా డిఇఓ కార్యాలయం ముందు ఆందోళన చేస్తామని చెప్పారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, జిల్లా కోశాధికారి ఎం.కళాధర్, జిల్లా కార్యదర్శి ఎం.డి.షకీలాబేగం, ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎన్.వి.జగదీష్‌కుమార్, పాఠశాల హెచ్ఎం ఫిలోమెన్ పాఠశాల ఉపాధ్యాయులు అంకమ్మరావు పాల్గొన్నారు.

### ఉపాధ్యాయుని బిల్లు చేయడానికి లంచం డిమాండ్ చేసిన తెనాలి ఎంఇఓపై చర్యలు తీసుకోవాలి

సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుని ఎరియర్ బిల్లు చేయడానికి 40 వేలు డిమాండ్ చేసిన తెనాలి మండల విద్యాశాఖాధికారి ఎం.లక్ష్మీ నారాయణపై చర్యలు తీసుకోవాలని జిలల్లా విద్యాశాఖాధికారి ఆర్.ఎస్. గంగాభవానికి యుటియఫ్ జిల్లా కమిటీ తరపున ఫిర్యాదు చేశారు.

జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పి.ప్రేమ్ కుమార్, కె.నాగ మల్లేశ్వరరావు మాట్లాడుతూ తెనాలి మండలంలో ఎస్‌జిటిగా పని చేస్తున్న డి.శ్రీనివాసరావు 2008 డిఎస్‌సి ద్వారా నియామకమై, హామీ పత్రాల ద్వారా నియామకం పొందడం, తదనంతరం ట్రిబ్యునల్‌కు వెళ్ళి నోషనల్ సర్వీస్‌ను పొందడం, మానిటరింగ్ బెనిఫిట్ కూడా ఇవ్వాలనే కోర్టు ఉత్తర్వుల మేరకు ఎరియర్ బిల్లును పెట్టాలని ఎంఇఓకి విన్నవించుకోవడం జరిగింది. 40వేలు ఇస్తేనే బిల్లు చేస్తామని చెప్పించడం జరిగిందని, ఎప్పుడో చెల్లించాల్సిన ఈ బిల్లును లంచం ఇవ్వలేదనే కారణంగా రకరకాల సాకులు చెప్పి వాయిదావేస్తూ వస్తున్నారన్నారు. సదరు ఎంఇఓ 2008 డిఎస్‌సి ఉపాధ్యాయుల నుండి ఎవరిదగ్గర ఎంత వీలైతే అంత వసూలుచేసి బిల్లులు చేశారు. ఇంకా వసూళ్ళ ప్రక్రియను కొనసాగిస్తున్నారు.

మహిళా ప్రధానోపాధ్యాయులు సెలవు కావాలంటే ఎంఆర్‌సికి వెళ్ళి, ఎంఇఓ ఎప్పుడు వస్తే అప్పటిదాకా ఎదురుచూస్తుండాల్సి వస్తోందని, ఎవరైనా ఎదురు ప్రశ్నిస్తే స్కూల్‌కు వెళ్ళి ఏదో ఒక రూపంలో వేధింపులకు గురిచేయడం చేస్తున్నారన్నారు. మహిళా ఉపాధ్యాయుల పట్ల ఆయన వైఖరి తీవ్ర ఆక్షేపణీయంగా ఉందని, ఇటువంటి లంచగొండి ఎంఇఓపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. డిఇఓను కలిసినవారిలో రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు జిల్లా కోశాధికారి ఎం.కళాధర్, జిల్లా కార్యదర్శులు ఎం.షకీలాబేగం ఉన్నారు.

### తిరస్కరణకు గురైన టీచర్ల ఎమ్మెల్సీ ఓటర్లు డిసెంబర్ 1 నుండి మళ్ళీ దరఖాస్తు చేసుకోవచ్చు

రకరకాల కారణాలతో తిరస్కరించిన టీచర్ ఎమ్మెల్సీ ఓటర్లు డిసెంబర్ 1వ తేదీ నుంచి తిరిగి దరఖాస్తు చేసుకోవచ్చని యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పి.ప్రేమ్‌కుమార్, కె.నాగమల్లేశ్వర రావు తెలిపారు.

యుటియఫ్ జిల్లా కమిటీ పక్షాన డిఆర్‌ఓ చంద్రశేఖర్ రెడ్డిని కొన్ని సమస్యలపై ప్రాతినిధ్యం చేశారు. ప్రధానంగా తిరస్కరించిన దరఖాస్తులను ఏ కారణాలతో తిరస్కరించింది స్పష్టం చేయడం ద్వారా 2వసారి సరిగ్గా అప్లై చేసుకోవడానికి అవకాశం ఉంటుందని, బిఎల్‌ఓలు దరఖాస్తుదారుని ఇంటికి వెళ్ళి మాత్రమే నిర్ధారించాలని, వారిని ఎక్కడో ఒక చోటికి రప్పించడం సరికాదని చెప్పడం జరిగింది. డిసెంబర్ 1న డ్రాఫ్టులిస్ట్ విడుదల చేస్తారని, ఏ కారణం వల్లనైనా ఇప్పటి వరకూ దరఖాస్తు చేయని అర్హులైన ఓటర్లు డిసెంబర్ 1 నుండి 31వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. డిఆర్‌ఓ త్వరలో ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం ఏర్పాటుచేసి పూర్తి వివరాలు తెలుపుతామని చెప్పారు. డిఆర్‌ఓను కలిసిన వారిలో రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, జిల్లా కోశాధికారి ఎం.కళాధర్ వున్నారు.

**కర్నూలు**

### బ్లాక్ చేసిన ఖాళీలన్నీ బదిలీలకు చూపించాలి

బదిలీలకు చూపించిన ఖాళీలలో ఎక్కువ స్థానాలను బ్లాక్ చేస్తే తప్పనిసరి బదిలీ వారు ఇబ్బంది పడతారని కావున అన్ని స్థానాలను బదిలీకి చూపించాలని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.సురేష్ కుమార్, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శు లు జె. ఎల్లప్ప, జె.సుధాకర్ జిల్లా విద్యా శాఖాధికారిని కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 60 మంది పిల్లలున్న చోట ఒక పోస్టును బ్లాక్ చేస్తే మిగిలిన ఆ ఒక్కరు 60 మందికి ఎలా భోదన చేస్తారని డిఇఓగారి దృష్టికి తేవడం జరిగింది.

అన్ని స్థానాలు ఓపెన్ చేస్తే తప్ప నిసరి బదిలీ వారు పాయింట్ల క్ర మంలో సినియారిటీ ప్రకారం బదిలీలు కోరుకుంటారు.మిగిలి పోయిన ఖాళీలలో ప్రస్తుతం అకడమిక్ ఇన్స్‌ట్రక్టర్లను నియమించి, తదుపరి నూతన డిఎస్సి ద్వారా ఆ ఖాళీలు అన్ని భర్తీ చేయాలని వారు డిమాం డ్ చేశారు. ఈ కార్యక్రమంలో, రఫిక్, జయరాజు, రవి, హేమంత్ కుమార్, నవీన్ పాటి యాదవ్, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### విద్యాధికారిపై చర్యలు తీసుకోవాలి

**కోసిగి :** ఉపాధ్యాయులను వేదిస్తున్న కోసిగి మండల విద్యాధికారి పై చర్యలు తీసుకోవాలని జిల్లావిద్యాధికారిని కలిసి యుటిఎఫ్ రాష్ట్రకార్యదర్శి కె.సురేష్ కుమార్, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు జె.యల్లప్ప, జె.సుధాకర్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బదిలీ ధరఖాస్తులు ఇవ్వడానికి వచ్చిన ఉపాధ్యాయులు రాత్రి 9గంటల వరకు ఎంఆర్‌సి దగ్గర పడగాపులు పడ్డారని వీరిలో మహిళ ఉపాధ్యాయులు కూడ వున్నారు.

కోసిగి, కౌతాళం మండలాలలోని స్కూల్ గ్రాంట్స్‌లలో 10 శాతం వాటా, మెడికల్ లీవులు, మెటర్నిటి లీవులు, మంజూరు చేయాలన్న, ఎస్.ఆర్.లో నమోదు చేయాలన్నముడుపులు చెల్లించాల్సిందేనని, చివరకు వార్షిక ఇంక్రిమెంట్లు మంజూరు చేయమని లెటర్లు ఇవ్వడానికి వచ్చినఉపాధ్యాయులను తర్వాత వ్యక్తిగతంగా కలువండి చెప్పడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఒకవైపు అవినీతి దందా నడిపిస్తునే మరోక వైపు ఉపాధ్యాయులను వేధింపులకు గురి చేస్తున్న విద్యాధికారి పై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లానాయకులు జయరాజు, హేమంత్ కుమార్, చిన్నమద్దిలేటీ, మారెప్ప, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

**అనంతపురం**

### ఉపాధ్యాయ బదిలీల్లో ప్రిఫరెన్షియల్ క్యాటగిరీ వారి దరఖాస్తులు జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో పరిష్కరించాలి

ఉపాధ్యాయ బదిలీలు, రేషనలైజేషన్‌లోని సమస్యలు పరిష్కరించాలని యుటియఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖాధికారి శ్యాముల్‌కి వినతిపత్రం ఇవ్వడమైనది.

ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు జయచంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి రమణయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జిలాన్‌లు మాట్లాడుతూ ప్రభుత్వ ఉన్నత పాఠశాల అనంతపురంనందు 236మంది విద్యార్థులు ఉన్నందున 3వ గతణితము పోస్టును కేటాయించాలని, బదిలీలలో అనేకమంది ఉపాధ్యాయులు ప్రిఫరెన్షియల్ కేటగిరీనందు లబ్ది పొందటానికి ప్రయత్నిస్తున్నారని, అలాంటి వారి దరఖాస్తులను మెడికల్ బోర్డు ధృవీకరణ జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో చేసి, తప్పుడు ధృవీకరణ పత్రములు ఇచ్చిన వారిపైన కూడా క్రిమినల్ చర్యలు తీసుకోవాలని, ఉపాధ్యాయ సంఘాల సమన్వయ సమావేశంను ఏర్పాటు చేయాలని కోరారు.

గౌరవాధ్యక్షులు నాగేంద్ర, సహాధ్యక్షులు గోవిందరాజులు, కోశాధికారి కోటేశ్వరప్పలు మాట్లాడుతూ ధర్మవరం మున్సిపల్ కార్పొరేషన్‌లో ఇటీవల అప్‌గ్రేడ్ అయిన పాఠశాలలకు యు-డైస్ కోడ్ ఇవ్వాలని, బదిలీలు, రేషనలైజేషన్‌లు పారదర్శకంగా జరిగేలాగా చూడాలని కోరారు.

జిల్లా విద్యాశాఖాధికారి శ్యాముల్ మాట్లాడుతూ ఉపాధ్యాయ బదిలీలు రేషనలైజేషన్‌లో ఎలాంటి సమస్యనైనా తన దృష్టికి తీసుకొని వస్తే వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

ఉద్యమవార్తలు

# సదస్సులు - సమావేశాలు

పశ్చిమగోదావరి

## నూతన జాతీయ విద్యా విధానం రాజ్యాంగ విరుద్ధం

**భీమవరం:** యుటియఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో భీమవరం యుటియఫ్ ప్రాంతీయ కార్యాలయంలో నూతన జాతీయ విద్యా విధానం – ఉన్నత విద్యారంగంపై ప్రభావం అనే అంశంపై విద్యా సదస్సును యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి బి.గోపీమూర్తి అధ్యక్షతన జరిగింది. ముఖ్య వక్తలు ఎమ్మెల్సీలు రాము సూర్యారావు, ఐ.వెంకటేశ్వరరావులు పాల్గొన్నారు. ఐ.వి.రావు మాట్లాడుతూ నూతన జాతీయ విద్యా విధానం అనేది జాతీయత పేరు చెప్పి దేశంలో ప్రభుత్వ విద్యారంగాన్ని కార్పొరేటీకరణ చేయడానికి మార్గాలు వేస్తుందన్నారు. లౌకికవాదం మాట లేకుండా ఉందన్నారు. కామన్ స్కూలు సిస్టం మాటలేదన్నారు. ఒకేషనల్ విద్యా పేరు చెప్పి కులాల వారీగా విద్యను విభజించుచున్నారన్నారు.

సూర్యారావు మాట్లాడుతూ నూతన జాతీయ విద్యా విధానంలో లోపాలను సవరించి కొఠారి కమీషన్ చెప్పినట్లు కామన్ స్కూల్ సిస్టం తీసుకొనిరావాలన్నారు. ఈ సదస్సులో కాంట్రాక్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి బి.జె.గాంధీ, ప్రభుత్వ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షులు టి.కె.డి.ప్రసాద్, జెవివి జిల్లా అధ్యక్షులు సిహెచ్.ప్రసాదరావు, డి.ఎస్.ఆర్. కాలేజీ స్టాఫ్ సెక్రటరీ పి.హరికృష్ణంరాజు, పెన్షనర్ అసోసియేషన్ కార్యదర్శి కె.పాండురంగరాజు, భీమవరం డివిజన్ యుటియఫ్ కన్వీనర్ సిహెచ్ పట్టాభిరామయ్య, కృష్ణా జిల్లా కాంట్రాక్ట్ అసోసియేషన్ నాయకులు ఎం దయాకర్, పి.సీతారామరాజులతో పాటు 100 మంది పాల్గొన్నారు.

## టీచర్ల బదిలీల సమస్యలను పరిష్కరించండి

**భీమవరం:** స్థానిక యుటియఫ్ కార్యాలయంలో ఫ్యాప్టో డివిజన్ సమావేశం యుటియఫ్ జిల్లా కార్యదర్శి సిహెచ్.పట్టాభిరామయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం ముఖ్య అతిథిగా హాజరైన యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి, జిల్లా ఫ్యాప్టో కార్యవర్గ సభ్యులు బి.గోపిమూర్తి మాట్లాడుతూ టీచర్ల బదిలీలు, మిగులు పోస్టుల సర్దుబాటు, కౌన్సిలింగ్ తదితర అంశాలపై విద్యాశాఖ ఉన్నతాధి కారులు అవలంభిస్తున్న వైఖరిని ఖండిస్తున్నామని అన్నారు. సమస్యల పరిష్కారానికి కాకుండా టీచర్లకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఫ్యాప్టోపై ఉపాధ్యాయులకు విశ్వాసం సన్నగిల్లేలా చేయడానికే విద్యాశాఖ అధికారులు ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఉందని అన్నారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా కార్యదర్శి సిహెచ్.పట్టాభి రామయ్య, పి.ఎస్.విజయరామరాజు, డిటియఫ్ నాయకులు ఎన్. శ్రీనివాసరావు, ఎస్టియు నాయకులు డి.దావీదు మరియు సిహెచ్. కుమార్‌బాబ్జీ, కె.రామకృష్ణ ప్రసాద్, జి.అబ్రహం, కె.త్రిమూర్తులు, పి.వి.రమణరాజు, జి.రామకృష్ణరాజు, రవిచంద్రకుమార్, మల్లుల శ్రీనివాస్, సిహెచ్.జోసఫ్‌రాజు, పి.వి.డి.ప్రసాద్, రాంబాబు, జోబాబు తదితరులు పాల్గొన్నారు.

కడప

## విద్యాశాఖ కమీషనర్ ఏకపక్ష ధోరణి విడనాడాలి

యుటియఫ్ జిల్లా కార్యాలయంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.లక్ష్మీరాజా మాట్లాడుతూ బదిలీల మరియు రేషనలైజేషన్ నిబంధనలు ఉపాధ్యాయులకు గుది బండగా మారాయని, రాష్ట్ర విద్యాశాఖ అధికారులు ఇప్పటికైనా ఉపాధ్యాయ సంఘాలతో చర్చించి క్షేత్ర స్థాయిలో ఇబ్బందులను తొలగించే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని అందరూ ఉపాధ్యాయులు కోరిన విధంగా మాన్యువల్ కౌన్సిలింగ్ అనుమతించాలని అలా కానీ పక్షంలో ఎంసెట్ తరహా కౌన్సిలింగ్ నిర్వహించాలని డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు హరి ప్రసాద్, జాబీర్, కోశాధికారి మస్తానయ్య, జిల్లా కార్యదర్శులు మహేష్ బాబు, రవికుమార్, దావుద్దీన్ మరియు నాయకులు బాబు పాల్గొన్నారు.

## కోవిడ్ పాజిటివ్ ఉపాధ్యాయులకు ప్రత్యేక సెలవు మంజూరు చేయాలి

కోవిడ్ బారిన పడిన ఉపాధ్యాయులకు 30 రోజుల ప్రత్యేక సెలవు మంజూరు చెయ్యాలని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీ రాజా డిమాండ్ చేశారు. పాఠశాలలు తెరచిన తర్వాత పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు కోవిడ్ బారిన పడుతున్నారని, కాని కోవిడ్‌కు బారిన పడిన వారికి సెలవు వాడుకోవాలనే స్పష్టమైన నిబంధనలు లేని కారణంగా గందరగోళంగా ఉందని తెలిపారు. నవంబర్ 6న యుటియఫ్ జిల్లా కార్యాలయంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడుతూ ఉపాధ్యాయులకు ఇ.హెచ్.ఎస్. సౌకర్యం ఉన్నప్పటికీ కోవిడ్ చికిత్స విషయంలో అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు హరిప్రసాద్, జాబీర్, జిల్లా కార్యదర్శులు మహేష్‌బాబు, దావుద్దీన్ పాల్గొన్నారు.

## డిఏ రద్దు ఉత్తర్వు ఉపసంహరించుకోవాలి

బకాయి ఉన్న డిఏలను రద్దు చేస్తూ ఇచ్చిన ప్రభుత్వ ఉత్తర్వు వెంటనే ఉపసంహరించుకొని, బకాయిలు చెల్లించుటకు చర్యలు తీసుకోవాలని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజ డిమాండ్ చేశారు. నవంబర్ 8న యుటియఫ్ జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయుల హక్కులు కాలరాత చర్యలు నిరంకుశానికి నిదర్శమని చెప్పారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు హరిప్రసాద్, జాబీర్, జిల్లా సహాధ్యక్షులు రూతు ఆరోగ్యమేరి, కోశాధికారి మస్తానయ్య, జిల్లా కార్యదర్శులు దావుద్దీన్, మహేష్ బాబు, నరసింహారావు, జిల్లా సిపిఎస్ కన్వీనర్ మురళి పాల్గొన్నారు.

ఉద్యమవార్తలు

# అఖిలభారత సమ్మెకు మద్దతు

**తూర్పుగోదావరి**

### జాతీయ సమ్మె జయప్రదం చేయాలి

**రామచంద్రాపురం :** తూర్పుగోదావరి జిల్లా రామచంద్రాపురం యుటియఫ్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగింది. ఈ సదస్సుకి ముఖ్య వక్తగా హాజరై ప్రసంగించిన ఐక్యఉపాధ్యాయ పత్రిక మరియు జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఐ.ప్రసాదరావు మాట్లాడుతూ ఈ సమ్మెలో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం మండలం (టౌన్), కె.గంగవరం యుటియఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

**పశ్చిమగోదావరి**

### ప్రభుత్వ పెన్షన్ విధానాన్ని అమలు చెయ్యాలి

**భీమవరం :** ప్రభుత్వ పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, డిఏలు పునరుద్ధరించాలని, నూతన జాతీయ విధానాన్ని విరమించాలని, రైల్వే, ఎల్ఐసి మొ॥ ప్రభుత్వరంగ సంస్థలు ప్రైవేటీకరణ మానుకోవాలని డిమాండ్ చేస్తూ నవంబర్ 26న అఖిలభారత సమ్మెకు మద్ధతుగా యుటియఫ్ ఆధ్వర్యంలో భీమవరం పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా యుటియఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపీమూర్తి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మిక వ్యతిరేక విధానాలు విడనాడాలని సిపిఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్‌ను అమలు చేయాలని ప్రభుత్వరంగ సంస్థలు ప్రభుత్వ ఆధీనంలోనే ఉండాలని కార్మిక చట్టాలను కాపాడాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా కార్యదర్శులు సిహెచ్. పట్టాభి రామయ్య, పిఎఫ్ విజయరామరాజు, చింతపల్లి ప్రసాదరావు, కె.ఆర్.రామకృష్ణ ప్రసాద్ మొ॥ వారు పాల్గొన్నారు.

**గుంటూరు**

### జోరువానలో అఖిలభారత సమ్మెకు మద్ధతు

ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సంఘీభావంగా ఉపాధ్యాయ సంఘాలు ర్యాలీలో పాల్గొని మద్ధతు తెలిపారు.

కేంద్ర ప్రభుత్వం ప్రతిరంగాన్ని ప్రైవేటీకరించే పనిలో ఉందని, ఒక రకంగా పాలన అంటే ప్రభుత్వరంగ సంస్థలను అమ్మివేయడంగా తయారైందని యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి కె.నాగమల్లేశ్వర రావు అన్నారు. కరోనావల్లనే ఆర్థిక సంక్షోభం వచ్చినట్లు, ఆర్థిక సంక్షోభం నుండి బయటపడదానికి ధరలు పెంచడం లాంటి వాటికి పాల్పడుతున్నట్లు ప్రచారం చేస్తున్నారని, లాక్‌డౌన్ వల్ల పనులు లేక ప్రజలకు ఆర్థికంగా తిండిగడవని పరిస్థితులు వస్తే సందట్లో సడేమియాలాగా దాన్ని అడ్డం పెట్టుకొని కార్మిక చట్టాలను రద్దు చేయడం, పన్నులు పెంచడం, ప్రభుత్వరంగాన్ని అమ్మేయడం, తమకు అనుకూలంగా ఉండే పెద్ద పారిశ్రామికవేత్తలకు అనుకూలంగా చట్టాలు చేసి కార్పొరేట్ల లాభాలు భారీగా పెరిగేటట్లు కేంద్ర ప్రభుత్వం పాలన చేస్తుందని విమర్శించారు.

ఉపాధ్యాయ సంఘ నేతలు కె.బసవలింగారావు, ఎం.కళాధర్, కె.నరసింహారావు, వి.లక్ష్మీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా ప్రదర్శన

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ నవంబర్ 26వ తేదీన జరుగుతున్న "అఖిలభారత సమ్మె"కు మద్ధతుగా యుటియఫ్ గుంటూరు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రదర్శన జరిగింది. ప్రభుత్వ అప్రజాస్వామిక విధానాలను నిరసిస్తూ 26న జరిగే అఖిలభారత సమ్మెను జయప్రదం చేయాలని యుటియఫ్ కోరింది.

ప్రభుత్వ అప్రజాస్వామిక విధానాలను నిరసిస్తూ 26న జరిగే అఖిలభారత సమ్మెను జయంప్రఎదం చేయాలని యుటియఫ్ కోరింది. యుటియఫ్ కార్యాలయం నుండి శంకర్ విలాస్ వరకు ప్రదర్శన, అంబేడ్కర్ సెంటర్ నుండి బస్టాండ్ వరకు బైక్ ర్యాలీ యుటియఫ్ తరపున నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్. వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పి.ప్రేమ్ కుమార్, కె.నాగమల్లేశ్వరరావు, జిల్లా సహాధ్యక్షులు బి.ఆదిలక్ష్మీ, కోశాధికారి ఎం.కళాధర్, ఎం.హనుమంతరావు, పెన్షనర్స్ జిల్లా కోశాధికారి సిహెచ్.ప్రభుదాస్, ఎన్.తాండవకృష్ణ, జిల్లా కార్యదర్శులు ఎండి షకీలబేగం, జి.వెంకటేశ్వర్లు, ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎన్.వి.జగదీష్ కుమార్, జిల్లా ఆఫీస్ బేరర్స్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రకాశం**

### సార్వత్రిక సమ్మెకు యుటియఫ్ మద్ధతు

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నవంబర్ 26న జరగనున్న సమ్మెకు సంఘీభావం తెలుపుతూ కందుకూరు, అద్దంకి, మార్కాపురం, దర్శి, పొదిలి, కనిగిరి డివిజన్ యుటియఫ్ ప్రాంతీయ మండలాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీలు చేపట్టడం జరిగింది.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర, జిల్లా, మండల శాఖల బాధ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### సకాలంలో వార్తలు పంపండి

**"ఐక్యఉపాధ్యాయ"కు** పంపే వార్తలు, ఫోటోలు ప్రతినెల 30,31 తేదీలలోపు పంపగలరు. ఆ తదుపరి వచ్చినవి ప్రచురణకు తీసుకొనుట సాధ్యపడదు.

**– సంపాదకవర్గం, ఐక్యఉపాధ్యాయ**

# ప్రభుత్వ ఉత్తర్వులు

## ఇహెచ్ఎస్ సబ్‌కమిటీ ఏర్పాటు

**GOVERNMENT OF ANDHRA PRADESH**

**ABSTRACT**

HM&FW - Employees Health Scheme (EHS) - Sub-Committee constituted for successful implementation of the Employees Health Scheme – Amendment - Issued.

**HEALTH MEDICAL AND FAMILY WELFARE (I.1) DEPARTMENT**

**G.O.RT.No. 704** **Dated: 18-11-2020**

**Read the following:-**

1. G.O.Rt.No.162,HM&FW(I.1) Dept, Dated.12.03.2019.
2. G.O.Ms.No.103, G.A.(SW) Dept., Dt: 16.8.2019.
3. G.O.Rt.No.1179, GA (SW)Dept., dt.21.07.2020.
4. From the President, AP Govt. Employees Association, Vijayawada, dated.27.07.2020.
5. From the CEO, Dr.YSR AHCT, Guntur, Lr.No.Dr.YSRAHCT/EHS/911/2020, dt.01.10.2020.

****

**ORDER:-**

In the G.O. 1st read above, Government constituted the Sub-Committee with the following members within the Dr. NTR Vaidya Seva Trust to sort out the issues pertaining to budget and financial implications of EHS:

| | | |
|---|---|---|
| 1 | Secretary, Finance Department | Chairman |
| 2 | Chief Executive Officer, Dr.NTRVaidyaSeva Trust | Member – Convenor |
| 3 | Director of Treasuries and Accounts | Member |
| 4 | President, AP NGO Association | Member |
| 5 | President, AP State Teachers Union | Member |
| 6 | President, AP Revenue Service Association | Member |
| 7 | President, AP United Teachers Federation | Member |
| 8 | President, AP State Govt. Retired Employees Association | Member |
| 9 | President, AP Teachers Federation | Member |

2. In the G.O.2nd read above, the Government accorded recognition to the "Andhra Pradesh Government Employees Association (APGEA)" for the purpose of enabling its members to make representations regarding their conditions of service and matters pertaining thereto for redressal and in the G.O.3rd read above, Further, in the G.O.3rd read above, the President, APGEA was included from the representatives of employees side in the Management Committee to monitor the implementation of the Employees Health duly amending the orders issued vide G.O.Rt.No.1541, G.A.(SW) Department, dated 19.07.2016.
3. In the reference 4th read above, the President, APGEA has requested the Government to issue necessary orders including/inserting their association i.e., "President, AP Government Employees Association" in the sub-Committee for successful implementation of the Employees Health Scheme by amending G.O.Rt.No.162, HM&FW(I) Dept., dt.12.03.2019.
4. In the circumstances reported by the CEO, Dr.YSRAHCT, Guntur in the reference 5th read above, Government after careful examination of the matter, hereby amend the orders issued in G.O. 1st read above, as follows:

**AMENDMENT**

In para (3) of the G.O., after the words "President, A P Teachers Federation", the words "President, A.P. Government Employees Association" at Sl.No.10 shall be inserted.

**(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF A.P.)**

**ANIL KUMAR SINGHAL**

**PRINCIPAL SECRETARY TO GOVERNMENT**

***

## డైరెక్ట్ నియామకాలలో క్రీడాకారులకు 2% రిజర్వేషన్

**GOVERNMENT OF ANDHRA PRADESH**

**ABSTRACT**

YOUTH SERVICES & SPORTS - Sports Policy – Incentives to Sportspersons - Extension of Sports reservations to two percent (2%) to meritorious sportspersons in direct recruitment in Government Departments/ Undertakings/ grant-in-aid Institutions at all levels – Amendment – Orders - Issued.

**YOUTH ADVANCEMENT, TOURISM & CULTURE (SPORTS) DEPARTMENT**

**G.O.Ms.No.8** **Date:23/11/2020**

**Read the following:-**

1) G.O.Ms. No.74, YAT&C (Sps., & YS) Dept., Dt 09-08-2012.
2) From the Vice Chairman and Managing Director, Sports Authority of Andhra Pradesh, SAAP, Lr No.SAAP/Associations/G.O.Ms.No.74/2020, Dt: 8.06.2020)

* * *

**O R D E R:**

In the G.O. 1st read above, Government have declared Sports Policy for better performance of the sportspersons in the field of sports. It was ordered therein to extend sports reservation of two percent (2%) in future direct recruitments in all Government Departments, among other incentives. The Vice Chairman & Managing Director, Sports Authority of Andhra Pradesh, has submitted certain amendment proposals to G.O. Ms. No.74, YAT&C (Sps.,& YS) Dept. Dt.09.08.2012.

2. After careful examination, Government hereby issue notification to amend the following guidelines for implementation of Sports reservation of two percent (2%) to meritorious Sports persons in direct recruitment in Government Departments / under takings / grant-in-aid Institutions at all levels. The following notification will be published in the Andhra Pradesh Gazette.

**NOTIFICAITON**

In pursuance of the Sports Policy declared in G.O.Ms.No.84, Youth Advancement Tourism and Culture (Sports) Department, dated:04-05-2000, orders were issued extending two percent (2%) Sports reservation in future direct recruitment in Government at all levels. Subsequently, G.O.Ms. No.74, YAT&C (Sps.,& YS) Dept., Dt.09-08-2012 was issued along with the guidelines. Government hereby amend the following guidelines.

| Existing Guidelines in G.O.Ms. No.74 | AMENDMENT |
|---|---|
| **(ITEM NO. IX)**<br>In the quota of two percent (2%) set apart for sports reservation for Meritorious sports persons, individual events have to be given preference over team events within a priority. | In the quota of two percent *(2%)* set apart for sports reservation for meritorious sports persons, individual events have to be given preference over team events within a priority. In the event of a tie among candidates for the same post for sports quota recruitment. Rank at qualifying examination or test shall prevail. |
| **(ITEM NO. X)**<br>Participation at a higher level shall be considered only when it is supported by winning medals at the lower level. | Participation at a higher level shall be considered only when it is supported by winning medals at the lower level for Individual events only. For Team games, participation at a higher level shall be considered at least when it is supported by participation (not winning medal) at a lower level.<br><br>For example for Nationals, Inter-district shall be considered as lower level. And for Inter-University events. Inter-Collegiate event shall be considered as lower level. However, direct selection trials shall not be considered as a backup for both individual and team events. |
| **(ITEM NO. XI)**<br>The Candidate appointed under sports quota must represent the department in which he is appointed for at least 5 years from the time of appointment. | The Candidate appointed under sports quota must represent the department in which he is appointed for at least 5 years from the time of appointment. Ten (10) years of sports performance of the applicant preceding to the date of notification for recruitment will be considered for eligibility. |

3) The Vice Chairman and Managing Director, Sports Authority of Andhra Pradesh (SAAP) shall take necessary action accordingly.

**(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF A.P.)**

**K.RAMGOPAL**

**PRINCIPAL SECRETARY TO GOVERNMENT**

***

## పాఠశాలలో తరగతుల ప్రారంభం గురించి

**GOVERNMENT OF ANDHRA PRADESH**

**ABSTRACT**

School Education – COVID-19 pandemic – Re-opening of Schools and Learning with Physical / Social Distancing – Standard Operating Procedure (SOP) for Health and Safety protocols to be followed in all schools functioning under all managements for the academic year 2020-21 – Modification Orders – Issued.

**SCHOOL EDUCATION (PROG.II) DEPARTMENT**

**G.O.RT.No. 229** **Dated: 23-11-2020.**

**Read the following:**

1) File No. ESE02-30/94/2020-A& I- CSE dated 30-10-2020 of the Director of School Education, A.P
2) G.O.Rt.No.216, SE(Prog.II) Department, dt.1.11.2020.
3) From the DSE, e-File No.ESE02-30/94/2020-A&I -CSE-Part(3), dt.20.11.2020.

***

**O R D E R:**

In the circumstances reported by the Director of School Education in the reference 3rd read above and after careful examination of the matter, Government have observed that in order to be more cautious and to avoid a flare up as has been observed in Delhi and some other States and that space may not be adequate to fit in class 6th to 8th. Therefore, in partial modification of orders issued in the reference 2nd read above, Government hereby orders that Schools for Classes 1st to 8th shall be reopened as follows:

| Sl.No | Date of Opening | Schools | Classes |
|---|---|---|---|
| 1 | 23rd November, 2020 | All Managements | 8th |
| 2 | 14th December, 2020 (after assessing the situation) | All Managements | 6th to 7th |
| 3 | After Sankranti (after assessing the situation) | All Managements | 1st to 5th |

2. Further, Keeping in view of the winter season, the Schools which are now running from 09.00 AM to 01.45 PM shall be rescheduled from 09.30 AM to 01.30 PM.
3. The Director, School Education, A.P. / the State Project Director, Samagra Shiksha / the Secretary, APREIS/ APSWREIS/APTWREIS/APBCWREIS, etc., Commissioner and Director, Municipal Administration and Urban Development, Director of Government Examinations, District Collectors and RJDSEs and DEOs shall take further necessary action in the matter, accordingly.

**(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF A.P.)**

**B.RAJSEKHAR**

**PRINCIPAL SECRETARY TO GOVERNMENT**

***

## ప్రధానోపాధ్యాయులు తప్పనిసరి బదిలీ 5 సం॥లకే

**GOVERNMENT OF ANDHRA PRADESH**

**ABSTRACT**

Rules - The Andhra Pradesh Teachers (Regulation of Transfers) Rules – Amendments – Orders- Issued.

**SCHOOL EDUCATION (SERVICES.II) DEPARTMENT**

**G.O.MS.No. 59** **Dated: 24-11-2020**

**Read the following**

1. G.O.Ms.No.54, School Education (Ser.II) Department, Dt:12.10.2020.
2. From the D.S.E., A.P., Lr.Rc.No.13029/11/2020-EST 3, Dt.19/11/2020.

*****

**ORDER:-**

In the meeting held with FAPTO and JACTO members with Hon'ble Minister for Education on 18.11.2020, it was agreed to award entitlement points without maximum limit of 8 years, service points to the service rendered up to 33 years and the criteria for compulsory transfer of Headmasters Gr.II is 5 completed years of service instead of 5 Academic years.

2. Further, in exercise of the powers conferred by Section 78 and 99 of A.P.Education Act 1982(Act 1 of 1982) and under Article 309 of the Constitution of India, Government of Andhra Pradesh hereby makes the following amendments to the A.P Teachers (Regulation of Transfers) Guidelines issued in G.O.Ms.No.54 School Education (Services.II) Department dated 12.10.2020.

**AMENDMENT**

| Sl. No. | Guideline in G.O.Ms. No.54 dated 12-10-2020 | Existing | Proposed for amendment as |
|---|---|---|---|
| 1 | 2 (i)(a) | Those teachers who have completed 8 Academic years of service and those Headmasters Gr.II who have completed 5 Academic years of service as on date of closures of schools in a particular school in the Academic year 2019-20 shall be transferred compulsorily(more than half the Academic year | Those teachers who have completed 8 Academic years of service as on date of closures of schools in a particular school in the Academic year 2019-20 shall be transferred Compulsorily (more than half the Academic year would be considered as a |

**(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF A.P.)**

**B. RAJSEKHAR**

**PRINCIPAL SECRETARY TO GOVERNMENT**

***

## నిలుపుదలచేసిన మార్చి, ఏప్రిల్ జీతాల చెల్లింపు

## GOVERNMENT OF ANDHRA PRADESH

## ABSTRACT

Finance Department – Disaster Management Act, 2005 - COVID-19 Pandemic -Payment of deferred Salaries / Wages / Remuneration / Honorarium / Pensions–Orders-Issued.

**FINANCE (HR-V-TFR-AL-EWF) DEPARTMENT**

**G.O.Ms.No.97 Dated 30.11.2020**

**Read the following:-**

1. G.O.Ms.No.26, Finance (HR-V-TFR-AL-EWF) Department, Dt:31-03-2020
2. G.O.Ms.No.27, Finance (HR-V-TFR-AL-EWF) Department, Dt:04-04-2020.
3. G.O.Ms.No.37, Finance (HR-V-TFR-AL-EWF) Department, Dt:26-04-2020
4. G.O.Ms.No.44, Fin(HR.V.TFR.AL.EWF) dept., dt:22.5.2020.
5. Council of Ministers Resolution C.R.No.209-2/2020, Dt.27.11.2020

***

In the reference 1st read above, the Government have deferred the payment of Salaries/Wages/Remuneration/ Honorarium/Pensions for the month of March 2020 in view of the COVID-19 pandemic & the circumstances as explained in detail in the said order.

2. Subsequently, orders were issued vide the reference 2nd cited, exempting the employees of Medical & Health Department, Police Department & Sanitation workers from the purview of the deferment in view of the high risk prone nature of their services.
3. In the reference 3rd read above, the Government have issued orders for the payment of full pension to all the pensioners from the month of April 2020 onwards & for continuation of the deferred payment of the Salaries/ Wages/ Remuneration/ Honorarium for the month of April 2020 in respect of the other categories.
4. In the reference 4th cited, the Government had taken the decision to pay the Salaries/Wages/Remuneration/ Honorarium in full from the month of May 2020 onwards, duly effecting the recoveries/deductions as applicable pending payment of deferred salaries/pensions for the months of March & April, 2020.
